
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 246 | బుధవారం 29-04-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-



## తెలంగాణలో పెరిగిన ఎండల తీవ్రత

- ఇప్పటికే వడదెబ్బకు ముగ్గురు మృతి
- దేశవ్యాప్తంగా కొనసాగుతున్న హీట్‌వేవ్
- భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం

హైదరాబాద్, సామాజిక తెలంగాణ
తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో బయటకు రావడం కష్టంగా మారింది. తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఎండల తీవ్రత కారణంగా తెలంగాణలో విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. వడదెబ్బతో ముగ్గురు మృతి చెందగా, పిడుగుపాటుకు ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇకపోతే దేశవ్యాప్తంగా -మిగతా 2 లో

## తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియామకం



2

# ఫ్యూచర్ కోసమే... సిటీ నిర్మాణం


### ప్రపంచ దేశాలకు ధీటుగా నగర ప్రణాళిక

- 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం
- ఓఆర్ఆర్ పెద్ద అసెట్ కానుంది
- అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్
- మెట్రో విస్తరణతో అద్భుత కనెక్టివిటీ
- గ్రామాల ప్రజలు సిటీలో భాగం కావాలి
- ప్రజాప్రతినిధులు సిటీ కోసం కృషి చేయాలి
- మూడు బుల్లెట్ ట్రైన్స్ కేంద్రంగా శంషాబాద్
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నిర్మాణానికి సిఎం రేవంత్ శంకుస్థాపన



హైదరాబాద్ సామాజిక తెలంగాణ
ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ప్రపంచ నగరాలకు దీటుగా నిర్మించబోతున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపన చేశారు. -మిగతా 2 లో





## పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెంపు

- దేశవ్యాప్తంగా కొరతపై పుకార్లు
- పుకార్లను ఖండించిన కేంద్రం
- అలాంటి ఆలోచన లేదని స్పష్టీకరణ


న్యూఢిల్లీ,
నేడు బెంగాల్ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారంటూ వస్తున్న పుకరార్లులను కేంద్రం తోసిపుచ్చింది. అయితే అలాంటిదేమీ లేదని వినియోగదారులకు హామీ ఇచ్చింది. పశ్చిమబెంగాల్ పోలింగ్ ఈనెల 29న పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగనున్నాయంటూ వస్తున్న ఊహాగానాలను కేంద్రం కొట్టివేసింది. అలాంటి ఆలోచన ఏదీ లేదని వివరణ ఇచ్చింది. పశ్చిమాసియాలో ఘర్షణలతో గత రెండు నెలలుగా క్రూడాయిల్ ధరలు 50 శాతం పెరిగాయి. అయినప్పటికే రికార్డు స్థాయిలో గత నాలుగేళ్లుగా రిటైల్ పెట్రోల్, డిజిల్ ధరల్లో ఎలాంటి మార్పు చోటుచేసుకోలేదు. -మిగతా 2 లో




## ఇరాన్ పతనమైంది..

- హార్ముజ్ తెరిచేందుకు సిద్ధంగా ఉంది..
- డొనాల్డ్ ట్రంప్ ప్రకటన

న్యూఢిల్లీ,
హార్ముజ్ జలసంధి అంశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పతనమైందని, హార్ముజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధంగా ఉందని ట్రంప్ ప్రకటించారు. ఈ విషయాన్ని తమకు ఇరాన్ తెలిపినట్లు ట్రంప్ అన్నారు. పతనం అంచున ఉన్నందున తాము హార్ముజ్ జలసంధిని వెంటనే తెరుస్తామని ఇరాన్ కోరిందని ట్రంప్ వెల్లడించారు.అయితే, ఈ అంశంపై ఇరాన్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కానీ, హార్ముజ్‌ను తెరిచేందుకు ఇరాన్ ఇటీవల అమెరికాకు షరతు విధించిన సంగతి తెలిసిందే. హార్ముజ్ జలసంధిని అమెరికా దిగ్బంధనం నుంచి తొలగిస్తేనే తాము ఈ జలసంధిని తెరుస్తామని ప్రకటించింది. ఈ జలసంధిపై ఇరాన్ దశాబ్దాలుగా ఆధిపత్యం చెలాయిస్తోంది. ఈ చిన్న జలసంధి ప్రపంచ సముద్ర రవాణా మార్గానికి కీలకం. ముఖ్యంగా -మిగతా 2 లో



## అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్

- 70 నిముషాల్లోనే ప్రయాణం
- చంద్రబాబు విజినరీ లీడర్
- కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

2

## వినీతిపై పోరాటం కొనసాగిస్తాం



2


## "మల్ రెడ్డి వెంటనే మా ప్రయాణం"..

### కాంగ్రెస్‌లో చేరిన రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం

ఇబ్రహీంపట్నం/రంగారెడ్డి జిల్లా /సామాజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 28
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణకు నిదర్శనంగా రాయపోల్ గ్రామ సర్పంచ్ బీఆర్ఎస్‌ను వీడి మంగళవారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వం, అభివృద్ధి పట్ల ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసంతో గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారు. "మల్ రెడ్డి వెంటనే మా ప్రయాణం" అంటూ రాయపోల్ గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత గౌరవం ఉంటుందని తెలిపారు.రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం



చేరికతో స్థానికంగా కాంగ్రెస్ మరింత బలోపేతం అయ్యిందని నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న మద్దతు రాబోయే రోజుల్లో నియోజకవర్గ రాజకీయాల్లో కీలక మార్పులకు నాంది పలుకుతుందని అన్నారు



## ఇలాగైతే విమానాలను నడపలేం


- విమాన ఇంధన ధరలను అదుపు చేయండి
- వెంటనే కేంద్రం జోక్యం చేసుకోవాలి
- కేంద్ర విమానయాన శాఖకు ఎఫ్ఐఏ లేఖ

న్యూఢిల్లీ,
విమాన ఇంధన ధరల పెరుగుదలపై ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఎఫ్ఐఏ ఆందోళన వ్యక్తం చేసింది. విమాన ఇంధన ధరల్ని అదుపులోకి తెచ్చేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరింది. ఈ మేరకు కేంద్ర విమానయాన శాఖకు మంగళవారం లేఖ రాసింది. కేంద్రం జోక్యం చేసుకుని విమాన ఇంధన ధరలు తగ్గించకుంటే విమానయానాన్ని కొంతకాలం మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఎఫ్ఐఏ సంస్థ ఇండిగో ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఇండియా, స్పైస్ జెట్ వంటి సంస్థలకు ప్రతినిధిగా వ్యవహరిస్తుంది. తాజాగా ఆయా సంస్థల తరఫున కేంద్రానికి లేఖ రాసింది. ఎఫ్ఐఏ ప్రకారం.. ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాల వల్ల విమాన ఇంధన ధరలు (ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్/ఏటీఎఫ్ భారీగా పెరిగాయి. దీంతో విమానయాన సంస్థలపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. విమాన ఇంధన ధరల పెరుగుదల వల్ల విమానాల నిర్వహణ కష్టమైపోతోంది. -మిగతా 2 లో

## ప్రశ్నిస్తే.. జైలుకేనా?

### కాంగ్రెస్ ది అరాచక పాలన

- ఇదేం ప్రజాపాలన అంటూ సర్కార్‌పై హరీష్ రావు ఫైర్
- నేనే రాజు.. నేనే మంత్రి అంటే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరిక
- ఎన్ని కేసులు పెట్టినా గులాబీ సైనికులు ప్రశ్నిస్తూనే ఉంటారని స్పష్టీకరణ
- ఫేక్ పోస్టులు పెట్టిన వారిపై కేసులు ఎందుకు పెట్టలే?
- క్రిశాంక్‌పై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్
- రేవంత్ రెడ్డి పాలనకు రోజులు దగ్గరపడ్డాయని వ్యాఖ్య



సంగారెడ్డి సామాజిక తెలంగాణ
కాంగ్రెస్ ది అరాచక పాలన అని మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడమేనా ప్రజాపాలన అని నిలదీశారు. నేనే రాజు.. నేనే మంత్రి అంటూ వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కంది సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌ను స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావుతో కలిసి హరీష్ రావు పరామర్శించారు. -మిగతా 2 లో

## నేడు బెంగాల్లో రెండోదశ పోలింగ్

- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- మొత్తం 142 స్థానాలకు ఎన్నికలు
- రంగంలో 1448 మంది అభ్యర్థులు
- ఓటుహక్కు వినియోగించుకోనున్న మూడు కోట్ల మంది ప్రజలు

2



## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

- మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడి
- ఈ నెల 23వ తేదీతో జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తి
- సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాశారు.
- విద్యార్థులు తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకునే అవకాశం



# నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

-మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడి
-ఈ నెల 23వ తేదీతో జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తి
-సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాశారు.
-విద్యార్థులు తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకునే అవకాశం




**హైదరాబాద్,**

తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం వెల్లడించింది. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేయనున్నట్లు సమాచారం. మార్చి 14 నుంచి ప్రారంభమైన ప్రధాన పరీక్షలు ఈ నెల 13న పూర్తయ్యాయి. సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాశారు. ఈ నెల 23వ తేదీతో జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తయింది. మే మొదటి వారంలో ఫలితాలు విడుదల చేస్తామని ముందు నుంచి చెబుతున్నా... తాజాగా ఈనెల 29న విడుదల చేసేందుకు రంగం సిద్ధమైంది. దీంతో పరీక్షల విభాగం అన్ని ఏర్పాట్లు చేసింది.

# నేడు బెంగాల్లో రెండోదశ పోలింగ్

- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- మొత్తం 142 స్థానాలకు ఎన్నికలు
- రంగంలో 1448 మంది అభ్యర్థులు
- ఓటుహక్కు వినియోగించుకోనున్న మూడు కోట్ల మంది ప్రజలు



**కోల్‌కతా,**

పశ్చిమ బెంగాల్‌లో బుధవారం జరగనున్న రెండో దశ పోలింగ్‌కు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీగా భద్రతను మోహరించింది. రాష్ట్రంలో మొత్తం 294 శాసనసభ స్థానాలకు గాను 152 చోట్ల తొలి దశలో ఈ నెల 23న పోలింగ్ పూర్తయ్యింది. మిగిలిన 142 స్థానాల్లో బుధవారం రెండో దశ పోలింగ్ జరగనుంది. ఈ 142 స్థానాల్లో గత ఎన్నికల్లో టీఎంసీనే 123 చోట్ల విజయం సాధించగా.. భాజపా 18, ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ ఒకచోట గెలిచాయి. అయితే, పోలింగ్‌కు కొన్ని రోజుల ముందు రాష్ట్రంలో నాటుబాంబులు లభించడం, స్వల్ప పేలుడు ఘటనల నేపథ్యంలో ఈసీ అప్రమత్తమైంది. కార్యకర్తలను లక్ష్యంగా చేసుకోవడం, ఓటింగ్‌కు అంతరాయం కలిగించేందుకు దుండగులు బాంబులను ఉపయోగించే ప్రమాదం ఉందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏకు సూచించింది. రాష్ట్రంలో పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. దక్షిణ పరగణాలు జిల్లాలోని భాంగర్ ప్రాంతంలో ఇటీవల ఓ ఇంట్లో అనేక నాటు బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన ఎన్ఐఏ, ముమ్మర దర్యాప్తు చేపట్టింది.

# తెలంగాణలో పెరిగిన ఎండల తీవ్రత

మొదటి తరువాయి

హీట్‌వేవ్ కొనసాగుతున్నది. ఎండలు దంచికొడుతున్నాయి. చాలా చోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి, కొన్ని చోట్ల వరుసగా గత కొన్ని రోజుల నుంచి ఎండ తీవ్రత 40 డిగ్రీలు దాటుతోంది. అయితే అదే స్థాయిలో విద్యుత్తు వినియోగం కూడా జరుగుతున్నది. సోమవారం ఒక్క రోజే దేశవ్యాప్తంగా గరిష్టంగా 255.85 గిగావాట్ల విద్యుత్తును వినియోగించినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. ఎయిర్ కండీషనర్లు, డిజర్ట్ కూలర్లు అధికంగా వాడడం వల్ల విద్యుత్తు వినియోగం కూడా పీక్ స్థాయికి చేరుకున్నది. విద్యుత్తు శాఖ డేటా ప్రకారం సోమవారం సుమారు 256 గిగా వాట్ల విద్యుత్తు వినియోగం జరిగినట్లు తెలిసింది. ఈనెలలో విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ఈ నెల రెండో అర్థభాగం నుంచి విద్యుత్తు మోత మోగుతున్నది. శుక్రవారం రోజు 252.07 గిగావాట్లు, శనివారం ఏప్రిల్ 25వ తేదీన 256.11 గిగావాట్ల వినియోగం జరిగినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. అయితే గత ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గింది. ఆదివారం 238.15 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. కమర్షియల్, ఇండస్ట్రియల్ కంపెనీలు ఎక్కువగా సెలువు తీసుకోవడం వల్ల ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గినట్లు అంచనా వేశారు. దీంతో పాటు కొన్ని చోట్లు డస్ట్ స్టార్మ్, వర్షాలు పడడం వల్ల ఆదివారం వినియోగం తగ్గింది. గత ఏడాది అత్యధికంగా విద్యుత్తు వినియోగం జూన్‌లో రికార్డు అయ్యింది. 2025 జూన్‌లో ఓ రోజు గరిష్టంగా సుమారు 242.77 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. 2024లో గరిష్టంగా 250గిగావాట్ల విద్యుత్తును మే నెలలో వాడారు. ఇక 2023లో సెప్టెంబర్‌లో సుమారు 243.27 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. ఈ ఏడాది వేసవిలో ఎండలు మండనున్నట్లు ఐఎండీ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది గరిష్టంగా 270 గిగావాట్ల విద్యుత్తు వినియోగం జరిగే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ నిపుణులు చెబుతున్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు
# భారీగా పెంపు

మొదటి తరువాయి

పశ్చిమాసియాలో తలెత్తిన ఘర్షణల కారణంగా చమురు ఉత్పత్తి ధరలు, పంప్ ధరల మధ్య వ్యత్యాసం పెరగింది. దీంతో ఇంధనం రిటైలర్లు ప్రతిరోజూ రూ.2,400 కోట్ల మేర నష్టాలను చవిచూస్తున్నారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారంతో పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పూర్తికాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం అనివార్యమని బలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే ప్రతిపాదన ఏదీ లేదని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో 'ప్యానిక్ బైయింగ్' జరుగుతున్నట్టు తెలుస్తోందని, ఆయా ప్రాంతాల్లో పరిస్థితి గురించి రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతర సంప్రదింపులు జరుపుతున్నామని, రిటైల్ ఔట్‌లెట్స్‌ను మానిటర్ చేస్తున్నామని, అవసరమైన సరఫరాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని, స్టాక్ అందుబాటులో ఉండేలా చూస్తున్నామని, ఎలాంటి డ్రైఔట్‌లు లేవని చెప్పారు. 'తగినన్ని ఎల్‌పీజీ, పెట్రోల్, డీజిల్ సరఫరాలు మావద్ద ఉన్నాయి. ధరలు కూడా నిలకడగా ఉన్నాయి. రేట్లలో ఎలాంటి పెరుగుదల లేదు' అని వివరించారు. వదంతులు నమ్మవద్దని కోరారు.

# ఫ్యూచర్ కోసమే...సిటీ నిర్మాణం

మొదటి తరువాయి

అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ భవనం, ఆక్టోపస్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను ప్రారంభించారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో చాలా మంది నేతలు హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారని చెప్పారు. ఇప్పుడు నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. జపాన్, జర్మనీ, సింగపూర్ వంటి దేశాల్లోని అత్యాధునిక నగరాల తరహాలో, భారత్‌లోనే నాలుగో నగరంగా దీన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. మనకున్న అద్భుతమైన ఆర్ఆర్ఆర్, ఐటీ ఎగుమతులు, కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో మన ఘనతలే ఈ నగరానికి స్ఫూర్తి అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములిచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ఈ నగర నిర్మాణానికి సహకరించే వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. వచ్చే జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. సిటీ నిర్మాణానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని.. ప్రపంచంతో పోటీపడేలా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూన్ 2వ తేదీ లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. గతంలో హైటెక్ సిటీ అంటే అవహేళన చేశారని.. ఏ నగరానికీ లేని ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు ఉందన్నారు. మూడు కొవిడ్ వ్యాక్సిన్లు తెలంగాణలోనే ఉత్పత్తి అయ్యాయని గుర్తు చేశారు. యుద్ధ విమాన సర్వీస్ సెంటర్లూ హైదరాబాద్‌లో ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడేటా ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం ఒక నగరం కాదు, ఇది రాబోయే తరాల తలరాతను మార్చే అద్భుతమన్నారు. ఈ నగర నిర్మాణం అంత సులభం కాదు. ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. ఫ్యూచర్ సిటీలో కలవాలనుకునే గ్రామాలు... గ్రామ సభల్లో తీర్మానం చేసి ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు ఫ్యూచర్‌సిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. భవిష్యత్ తరాలకు అద్భుత నగరంగా ఫ్యూచర్ సిటీ విలసిల్లుతుందన్నారు. ఫ్యూచర్ సిటీ పరిధి గ్రామాల సర్పంచ్‌ల వివరాలు తెప్పించుకోవాలి. తమ గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో సభలు పెట్టి తీర్మానాలు చేసి.. కలెక్టర్, మంత్రికి పంపాలి. ఆయా గ్రామాలను ఫ్యూచర్ సిటీలో భాగం చేసే చర్యలు చేపడతాం. ఆదర్శ నగరాలతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతాం అని సీఎం అన్నారు. ఇకపోతే కేంద్రం దేశవ్యాప్తంగా ఏడు బులెట్ ట్రైన్లను ప్రకటిస్తే.. అందులో మూడు మన రాష్ట్రానికే రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్ కేంద్రంగా ముంబై, బెంగళూరు, అమరావతి నగరాలను అనుసంధానిస్తూ బులెట్ రైళ్లు పరుగులు తీయబోతున్నాయని చెప్పారు. కేవలం రైళ్లే కాదు.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో భారీ బస్సు టెర్మినల్‌ను కూడా మనం నిర్మించుకోబోతున్నామని రేవంత్ తెలిపారు. మెట్రో, బులెట్ ట్రైన్, అత్యాధునిక బస్ టెర్మినల్.. ఇవన్నీ ఒకే చోట ఏర్పాటు కాబోతున్నాయన్నారు. త్వరలోనే రంగారెడ్డి జిల్లా ఒక మహా అద్భుతానికి సాక్ష్యం కాబోతోందని చెప్పారు. తాను కూడా ఈ గడ్డ నుండే ఊరికి వెళ్తాను.. అందుకే మీపై ఉన్న అభిమానంతో, ఈ ప్రాంత భవిష్యత్తు కోసం అద్భుతమైన ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ లేనివాడు ఫ్యూచర్ సిటీ అంటున్నాడని కొందరు అంటున్నారు... నా మీద ఏడ్చే వారికి నేను చెప్పేది ఒక్కటే.. మీరు ఏడ్చుకుంటూనే ఉండండి, నేను నా పని చేసుకుంటూనే పోతా.. మీ ఏడుపే నా చెవులకు వినిపించే మధుర సంగీతం అని రేవంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు మహేందర్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎంపి వేం నరేందర్ రెడ్డి, డిజిపి శిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అవినీతిపై పోరాటం కొనసాగిస్తాం

**రాజ్‌ఘాట్ వద్ద ఆప్ నేతల ప్రతిజ్ఞ**



**న్యూఢిల్లీ**

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా మంగళవారం రాజ్‌ఘాట్‌ను సందర్శించారు. మహాత్మా గాంధీ స్మారకం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ మాజీ సీఎం అతిశీ మర్లెనా, ఆప్ ఎమ్మెల్యేలు, పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మహాత్ముడి అడుగుజాడల్లో నడుస్తూ అవినీతిపై పోరాటం కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# ప్రశ్నిస్తే.. జైలుకేనా?

మొదటి తరువాయి



ఆయనతో పాటు మరో ఏడుగురు పార్టీ కార్యకర్తలను కూడా కలిసి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ హరీష్ రావు, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఫేక్ పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోకుండా, ఆధారాలతో ఫిర్యాదు చేసిన క్రిశాంక్‌ను అరెస్ట్ చేయడం కక్షసాధింపే అని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులు, సీట్లు, కమిషన్లతో అణచివేయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. నియంతలా వ్యవహరిస్తున్న సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. క్రిశాంక్‌పై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయడంపై మెజిస్ట్రేట్ కూడా పోలీసులను ప్రశ్నించారని పేర్కొన్నారు. అంగన్‌వాడీ ఫోన్ల కుంభకోణం, టెస్ట్ పేపర్ లీక్, హెచ్‌సీయూ గచ్చిబౌలి భూములు, సోమ్ డిస్టిలరీస్ వ్యవహారం, మిస్ వరల్డ్ పోటీల వివాదం వంటి అంశాలను ప్రస్తావించినందుకే క్రిశాంక్‌పై వరుసగా కేసులు పెట్టారని హరీష్ రావు ఆరోపించారు. భారత పౌరులకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదా అని ప్రశ్నించారు.

## ఇలాగైతే విమానాలను
# నడపలేం

మొదటి తరువాయి



ఏటీఎఫ్ ధరలు చమురు సంస్థలకు అందుబాటులో లేకుండా పెరిగాయి. ఒక కిలోలీటర్ చమురుకు దాదాపు రూ.2 లక్షల వరకు ఖర్చవుతోంది. పశ్చిమాసియాలో క్రూడాయిల్ ధరలు పెరగడం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. సాధారణంగా ఎయిర్ లైన్స్ సంస్థల వ్యయంలో 30,40 శాతం ఇంధనానికి ఖర్చవుతుంది. కానీ, ప్రస్తుతం పరిస్థితుల్లో ధరల పెరుగుదలవల్ల ఈ ఖర్చు 55,60 శాతం పెరిగింది. అందుకే కేంద్రం త్వరగా జోక్యం చేసుకుని ధరలు తగ్గించాలని ఎఫ్ఐఏ కేంద్రాన్ని కోరుతోంది. ఏటీఎఫ్ పై ప్రస్తుతం విధిస్తున్న 11 శాతం పన్నును తగ్గించాలని, అలాగే, రాష్ట్రాలు విధించే వ్యాట్ కూడా తొలగించాలనిల కేంద్రాన్ని కోరుతున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో 25 శాతం వరకు వ్యాట్ ఉన్న సంగతిని ఎఫ్ఐఏ ప్రస్తావిస్తోంది. అలాగే, ఇంధన ధరల్లో స్థిరత్వం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాయి. ధరల స్థిరీకరణకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలని ఎఫ్ఐఏ కోరుతోంది. ఇంధన ధరల పెరుగుదల వల్ల అనేక మార్గాల్లో విమానాలు నడపడం ఆయా సంస్థలకు భారంగా మారుతోంది. అంతేకాదు.. కొన్ని రూట్లలో విమాన సర్వీసుల్ని తగ్గించడం, రద్దు చేయడం చేస్తున్నాయి. ఫ్యుయల్ ధరలు పెరిగితే, అంతిమంగా విమాన టిక్కెట్ల ధరలు పెరుగుతాయి.

# ఇరాన్ పతనమైంది..

మొదటి తరువాయి

చమురు సరఫరాకు కీలకంగా మారింది. పాశ్చాత్య దేశాలు ఇరాన్ చమురుపై ఆంక్షలు విధించడంతో ఆయా దేశాల సరుకుల రవాణాపై ఇరాన్ నిషేధం విధిస్తూ, హోర్ముజ్‌ను చెక్ పాయింట్గా వాడుకుంటోంది. అయితే, ఈ ప్రాంతాన్ని, ప్రపంచ వ్యాపారాన్ని అడ్డుకోవడం తమ ఉద్దేశం కాదనేది ఇరాన్ మాట. కానీ, హోర్ముజ్‌ను తమ అధీనంలో ఉంచుకోవడం హక్కని చెబుతోంది. మరోవైపు ఇరాన్‌కు నాయకత్వ లేమి సమస్య ఉందని ట్రంప్ భావిస్తున్నారు. చర్చల్లో ఈ అంశం ప్రతికూలంగా మారిందన్నారు. మరోవైపు ఇరాన్ యుద్ధానికి ముగింపు పలికే అంశంలో ఇరాన్ ప్రతిపాదనల్ని ట్రంప్ తోసిపుచ్చే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్?తో చర్చల అంశంలో ఇంకా ఎలాంటి ముందడుగు పడటం లేదు.

# తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియామకం



**హైదరాబాద్ :**

రాష్ట్ర కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ఆనంద్‌ను డీజీపీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఈ నెలాఖరతో శివధర్ రెడ్డి పదవీకాలం ముగయనున్నది. ఆయన స్థానంలో ఆనంద్ బాధ్యతలు చేపట్టనున్నారు.రాష్ట్రం నుంచి ఐదుగురి పేర్లు యూపీఎస్సీకి పంపగా వారిలో అర్హులైన ముగ్గురి పేర్లను యూపీఎస్సీ రాష్ట్రానికి సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. యూపీఎస్సీ నుంచి తెలంగాణ రాష్ట్రానికి సీవీ ఆనంద్, వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యా మిశ్రా పేర్లు వచ్చాయి. ఈ నెల 31న ప్రస్తుత డీజీపీగా ఉన్న బీ శివధర్‌రెడ్డి ఉద్యోగ విరమణ చేస్తుండగా.. ఆయన స్థానంలో పూర్తిస్థాయి డీజీపీగా సీవీ ఆనంద్ పేరు ప్రకటించారు.

# ప్రధాని మోదీ.. గోల్డెన్ గోల్



**న్యూఢిల్లీ,**

నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫుట్‌బాల్ ఆడారు. సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని మంగళవారం ఉదయం అక్కడి క్రీడాకారులతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. ఈ ఆటకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. గ్యాంగ్‌టక్‌లో యువ మిత్రులతో కలిసి ఆడడం చాలా ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ప్రధాని స్పోర్ట్స్ దుస్తుల్లో పిల్లలతో కలిసి ఆనందంగా ఫుట్‌బాల్ ఆడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సిక్కిం 50వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ముగింపు కార్యక్రమానికి మోదీ హాజరై.. రూ.4,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఆ రాష్ట్రం భారత యూనియన్‌లో చేరి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రోడ్‌షోలో పాల్గొన్నారు. అధికారిక కార్యక్రమాలకు ముందు గ్యాంగ్‌టక్‌లో యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలు, వీడియోలను ప్రధాని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవడంతో అవి వేగంగా వైరల్ అయ్యాయి. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందని ప్రధాని పేర్కొన్నారు. 'గ్యాంగ్‌టక్‌లో ఉదయం యువ స్నేహితులతో కలిసి ఫుట్‌బాల్ ఆడడం చాలా ఎనర్జీ ఇచ్చిందని మోదీ పేర్కొన్నారు. కాగా, సిక్కింలో ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయబోతున్నారు. సిక్కింలో రహదారుల కనెక్టివిటీ, ఆరోగ్యం, టూరిజం, విద్య, నగర అభివృద్ధి సహా వివిధ రంగాల్లో రూ.4,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు.

# నూతనంగా ఎన్నికైన మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ/ సామాజిక తెలంగాణ/ ఏప్రిల్ 28,

దేవరకొండ మున్సిపాలిటీ కో ఆప్షన్ ఎన్నికను పురపాలక కార్యాలయంలో చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు కమిషనర్ పూర్ణచందర్ అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు 1) జనరల్- గార్లపాటి దామోదర్ 2) జనరల్( మహిళా ) నేతాళ్ల భాగ్యలక్ష్మి, 3) మైనారిటీ( జనరల్), ఎండి మైనోద్దీన్ ,4 ) మైనారిటీ ( మహిళా ), ఏ కుల శిఫో రమ్మ , నలుగురు కాంగ్రెస్ తరపున బరిలో నిలిచిన కో ఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా విజయం సాధించడంతో తమ పాలకవర్గానికి మరింత బలం చేకూరింది. గత మున్సిపల్ ఎన్నికల్లో 12 మంది కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులతోపాటు ఆరుగురు టిఆర్ఎస్ సభ్యులు






ఒకరు ఇండిపెండెంట్ ఒకరు బిజెపి కూడా మద్దతు తెలుపుతూ చేయెత్తి బలపరచడంతో నాలుగు కో ఆప్షన్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నలుగురు కోఆప్షన్ సభ్యులకు ఎమ్మెల్యే బాలు నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించాలని కో ఆప్షన్ సభ్యులకు ఎమ్మెల్యే బాలు నాయక్ సూచించారు. దేవరకొండ మున్సిపాలిటీలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం మౌలిక వసతుల కల్పన స్వచ్ఛత పారదర్శక పాలన కోసం మీరు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరుకుంటున్నాననీ మీ భవిష్యత్తు కార్యక్రమాలు విజయ వంతం కావాలని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టాలి డిఎస్పీ శ్రీనివాసరావు





దేవరకొండ/ సామాజిక తెలంగాణ /ఏప్రిల్ 28,

దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామం వద్ద గల తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మహిళల హక్కులపై బాల్యవివాహాలపై మారక ద్రవాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వచ్చిన దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించి, విద్యార్థినిలను బాగా చదువుకునేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. సైబర్ క్రైమ్ నేరాలపై మిషన్ వాత్సల్య పథకంపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎంపీడీవో డ్యానియల్ ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ కేజీబీవీ ఎస్ఓ మైనంపల్లి సర్పంచ్ రామ్ సింగ్ నాయక్ బాలల హక్కుల రక్షణ కమిటీ సభ్యులు అంజలి తేజస్విని మెడికల్ సూపర్వైజర్ సఫియా బేగం సూపర్వైజర్లు విజయలక్ష్మి చిట్టెమ్మ రాధ ఏపిఎం విజయలక్ష్మి ఏఎన్ఎంలు విజయ స్వాతి అంగన్వాడి టీచర్లు కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో ఘనంగా జరిగిన అంగన్వాడి గ్రాడ్యుయేషన్ డే

**-కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కెవి...**

తల్లాడ ఏప్రిల్ 28,సామాజిక తెలంగాణ న్యూస్...

తల్లాడ మండలం అన్నారుగూడెం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి కార్యకర్తల సమక్షంలో అంగన్వాడి గ్రాడ్యుయేషన్ డే మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కె.వి) హాజరయ్యారు.ముందుగా వారు పిల్లలకు న్యూట్రిషన్,అక్షరాభ్యాసం, గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించి.పిల్లలకు ఆటపాటలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ లో భాగంగా తదుపరి పిల్లలు ప్రైమరీ స్కూల్ లో అడ్మిషన్ పొందేందుకు సర్టిఫికెట్స్ అందజేశారు.సాంస్కృతిక ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతి ప్రధానం చేశారు.అనంతరం సర్పంచ్,ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ మన గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు చాలా బాగుందని,ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో కూడా పిల్లలకు ఉంచి ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ అందజేయాలని గర్భిణీలకు,చంటి పిల్లలకు సరైన న్యూట్రిషన్ అందించి వారి ఆరోగ్య






స్థితిని మెరుగుపరిచి బావి భారత పౌరులుగా తయారు చేయాలని వారు సూచించారు.ముఖ్యంగా అంగన్వాడి కేంద్రాలను సమర్ధవంతంగా అడ్మినిస్ట్రేట్ చేస్తున్న సిడిపిఓ,సూపర్వైజర్లకు, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లకు ఆయాలకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు ఈ సందర్భంగా వారు తెలియజేస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా వారు సిబ్బందని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల టీచర్లు,ఆయాలు,విద్యా, వైద్యా,ఆరోగ్య, పంచాయతీరాజ్,ఈ జి యస్,రెవెన్యూ,ఆశా కార్యకర్తలు,మల్టీపర్పస్ తదితర అన్ని విభాగాల సిబ్బంది,గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లలు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని కేతావత్

**-పల్లవిని అభినందించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



సామాజిక తెలంగాణ వనపర్తి మండలం న్యూస్ ప్రతినిధి.

వనపర్తి పట్టణం 30వ వార్డు న్యూ నంది హిల్స్ కాలనీకి చెందిన కేతావత్ భవిత ఐ/శీ ఖ. జానయ్య గార్ల కుమార్తె, ఖ. పల్లవి) ఇంటర్మీడియట్ బై.పి.సి గ్రూపులో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడం గర్వకారణమని మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థిని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులను కూడా అభినందించారు. మాజీ మంత్రి వెంటజిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, కౌన్సిలర్ భారతి ప్రేమ్‌నాథ్ రెడ్డి, శ్రీకర్ చింటూ, మంద రాము, ముద్దుసార్, అలీమ్, తోట శీను, వంశీ రాహుల్,స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచ్ లు చురుగ్గా పాల్గొనాలి

**- బొట్ల కార్తీక్ (ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు) ఉప సర్పంచుల సంఘం నూగురు వెంకటాపురం మండల అధ్యక్షులు గుండెల ప్రశాంత్ యాదవ్**



సామాజిక తెలంగాణ దినపత్రిక//నూగురు వెంకటాపూరశీ ( ఏప్రిల్ 28 ) :

ఈ రోజు మండల స్థాయి ఉప సర్పంచ్ ల సమావేశం ఉప సర్పంచ్ ల సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ూని షరీఫోద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల కార్తిక్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ లు చురుగ్గా పాల్గొనాలని ఈ సందర్భంగా సూచించారు ఉప సర్పంచ్ లు ఐక్యతతో ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం ఉప సర్పంచ్ ల సంఘం వెంకటాపురం (నూగూర్) మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు షరీఫుద్దీన్ గారు తెలపడం జరిగింది. మండల అధ్యక్షులుగా ఉప్పెడు వీరాపూరశీ ఉప సర్పంచ్ గుండెల ప్రశాంత్ యాదవ్, గౌరవ అధ్యక్షులుగా పాత్రాపురం ఉప సర్పంచ్ కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శిగా సురవీడు ఉప సర్పంచ్ కోర్సం మురళి, ఉపాధ్యక్షులు ఎ=ఖ పురం ఉప సర్పంచ్ పూనెం రాజేశ్వరీ మరియు కోశాధికారిగా నూగూర్ ఉప సర్పంచ్ రేగ లలిత లు నియామకం అయ్యారు.ఈ కార్యక్రమంలో మండలంలోని 14 గ్రామాల ఉప ?పంచ్ లు పాల్గొన్నారు.

# మోకా పాయింట్ల ఆధారంగా హద్దులు నిర్ణయిస్తాం



ఆర్మూర్,ఏప్రిల్ 28 (సామాజిక తెలంగాణ):

వేల్పూర్ మండలంలో మూడు గ్రామాల పరిధిలోనున్న కొండి లక్ష్మి, కొండి విట్టల్,కొండి పవన్ కుమార్ కొండి ప్రసున రాణి, కొండి శివకృష్ణలకు చెందిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ల్యాండ్ అండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మూడు బృందాలు మంగళవారం సర్వే చేశారు.వేల్పూర్ మండలంలోని వేల్పూర్, అమీనాపూర్,సాహెబ్ పేట్ గ్రామాల పరిధిలో కొండి లక్ష్మి వారి కుటుంబ సభ్యులకు చెందిన 30 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.ఈ భూమిని కొందరు కబ్జా చేశారని ల్యాండ్ సర్వే అధికారులు సర్వే చేసి తమ భూమిని స్వాధీనం చేయాలని కొండి లక్ష్మి హైకోర్టులో పిటిషన్ వేశారు.హైకోర్టు ఆదేశాల మేరకు గతంలో ఒకసారి సర్వే జరిగిన సక్రమంగా జరగలేదని కొండి లక్ష్మి కలెక్టర్ తో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.దీంతో మరోసారి మూడు గ్రామాల పరిధిలోని సర్వే నెంబర్లు 60 నుండి 74 వరకు ఉన్న భూములలో డీఐలతో కూడిన మూడు బృందాలు సర్వే చేసి మోకా వద్ద నుంచి పాయింట్లు తీసుకున్నారు.మోకా పాయింట్ల ఆధారంగా హద్దులు నిర్ణయిస్తామని సర్వే అధికారులు చెప్పారు.ఈ సర్వేలో డీఐలు వర్మ, జగన్నాథం,బోధన్ డిఐ, మండల సర్వేయర్ లు రత్నాకర్,ఆర్ఐ గోపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలు ఫ్యాక్చర్‌తో చికిత్స పొందుతున్న కట్టెల మిషిన్ కృష్ణయ్య ను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





సామాజిక తెలంగాణ వనపర్తి మండలం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ (28)

వనపర్తి మండలం దత్తాయిపల్లి గ్రామానికి చెందిన కట్టెల మిషిన్ కృష్ణయ్య గారి కాలు ఫ్యాక్చర్ కావడంతో ప్రస్తుతం వనపర్తి పట్టణంలోని పల్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నేడు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వెంటజిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, కౌన్సిలర్ భారతి ప్రేమ్‌నాథ్ రెడ్డి, శ్రీకర్ చింటూ, మంద రాము, ముద్దుసార్, అలీమ్, తోట శీను, వంశీ రాహుల్,స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోర్తాడ్ గౌడ సభ్యులపై వివక్ష

- బిపోలీస్ స్టేషన్ లోను జరగని న్యాయం..





**ఆర్మూర్,ఏప్రిల్ 28 (సామాజిక తెలంగాణ):** గౌడుల కుల దైవం పుట్ట ఎల్లమ్మ తల్లి దేవి ప్రతిష్టాపన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా గౌడ కుటుంబాల సమక్షంలో జరపాల్సి ఉండగా ఒక పంథా సభ్యులపై వివక్ష చూపిన ఘటన మోర్తాడ్ మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పుట్ట ఎల్లమ్మ తల్లి ప్రతిష్టాపన విషయంలో మూడు పంతాల సభ్యులు హాజరై చీటీల ప్రతిపాదికన ఎవరికి వస్తె వారు 9 మంది గౌడ సభ్యులు,9 సాంప్రదాయ పద్ధతులను ఎల్లమ్మ తల్లికి సమర్పించాలి కొందరు గౌడ సంఘ సభ్యులు ఎవరికి చెప్పకుండా చీటీలు వేసి 2 పంతాల సభ్యులే సాంప్రదాయ పద్ధతులను పంచుకున్నారు.అలాగే గుడి నిర్మాణం జరిగేటప్పుడు మూడు పంతాల నుండి కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.కమిటీ సభ్యుల ప్రమేయం లేకుండా, రెండు పంతాల గౌడ సంఘ సభ్యులలో కొందరు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుని వివక్ష చూపడంతో ఈ నెల 18వ తారీకు మూడవ పంథా సంఘ సభ్యులు మోర్తాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.మోర్తాడు పోలీసులు స్పందించి ఇరు వర్గాల వారిని ఒప్పించి రెండు సాంప్రదాయ పద్ధతులు ఇవ్వాలని, కమిటీలో ముగ్గురు సభ్యులకు స్థానం కల్పించాలని, పుట్ట ఎల్లమ్మ తల్లి ప్రతిష్టాపన ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని చెప్పారు. ఆ పిమ్మట మూడో పంథా సంఘ సభ్యులకు పుట్ట ఎల్లమ్మ తల్లి ఆహ్వాన పత్రికను ఇంటింటికి తిరిగి పంచారు.పుట్ట ఎల్లమ్మ తల్లి ఆహ్వాన పత్రికను ఇంటింటికి పంచడం వరకు సబబుగానే ఉన్న మూడవ పంతాల సభ్యులకు పోలీస్ స్టేషన్లో ఒప్పుకున్నట్లుగా 2 సాంప్రదాయ పద్ధతులు, కమిటీలో చేర్పుపై ఇప్పటివరకు స్పష్టతను ఇవ్వలేదని తెలిసింది. ఇతరులకు ఆదర్శంగా ఉండాల్సిన గౌడ సంఘం, గౌడ కుటుంబంలో పుట్టి ఊరిలో ఉన్న సభ్యులకు న్యాయం చేయకపోవడంపై పలు విమర్శల పాలవడం తప్ప ఇంకేమీ ఉండదని పలువురు అంటున్నారు.ఈ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు చొరవ చూపి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మూడవ పంథా సంఘ సభ్యులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## అర్హులకు రెండు పడక గదుల ఇండ్లు

-మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ఏప్రిల్ 28, (సామాజిక తెలంగాణ):** అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు అందించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల రెండు పడక గదుల ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలకు గూడు కలిపించే ఉద్దేశంతో చేపట్టిన రెండు పడక గదుల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతికి విరుద్ధంగా రెండు మడిగెల నిర్మాణం

- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి



**ఆర్మూర్,ఏప్రిల్ 28 ( సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామంలో అనుమతికి విరుద్ధంగా రెండు మడిగెలను నిర్మించారు.గోవింద్ పెట్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రధాన రోడ్డు పక్కన అనుమతికి విరుద్ధంగా ఇంటి యజమాని రెండు మడిగేలను నిర్మించారు.అనుమతికి విరుద్ధంగా మడిగెలను నిర్మించిన సంబంధిత గ్రామ కార్యదర్శి చర్యలు తీసుకోవడం లేదు. అనుమతికి విరుద్ధంగా నిర్మించిన మడిగెల ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అనుమతికి విరుద్ధంగా మడిగెలను నిర్మించారని గ్రామపంచాయతీ అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత గ్రామ కార్యదర్శి అనుమతికి విరుద్ధంగా నిర్మాణ పనులు చేసిన ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలి.

## ఎలకుర్తిలో ఘనంగా పోచమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవం



**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**
**మెదక్ జిల్లాటేక్మాల్ మండలం, ఎలకుర్తి**

గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆలయంలో తృతీయ వార్షికోత్సవ వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపనున్నాయి. నేడు ( మంగళవారం )ఏప్రిల్ 28, 2026 నాడు భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోనున్నారు. బుధవారం ఏప్రిల్ 29, 2026 నాడు సంప్రదాయబద్ధంగా బండ్ల ఊరేగింపు అట్టహాసంగా నిర్వహించనున్నారు.గ్రామ పెద్దలు తెలిపారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా భారీగా భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని చెప్పారు. ఈ ఉత్సవాలు గ్రామ ఐక్యతకు, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## కుసంగి గ్రామంలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతి నిధి** భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణలో ప్రతి నియోజకవర్గంలోని గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు జెండాను ఎగరవేయాలని బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ మరియు అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ప్రభుత్వ ఏర్పాటె లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు లింగమయ్య కార్యదర్శి తలారి సురేష్ మాజీ గ్రామ ఉపాధ్యక్షుడు కుంట రాములు, కార్యకర్తలు అంతపల్లి కిష్టయ్య, బిక్షపతి, ఈసామోద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ఇబ్రహీంపట్నం రైతు వేదికలో అవగాహన కార్యక్రమం




**జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించారు. రానున్న వానాకాలం సీజన్ దృష్ట్యా రైతులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. సరియైన మోతాదులో యూరియా వాడకం, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, మార్కెట్లో డిమాండ్ ఉన్న అధిక దిగుబడి వరి రకాల సాగు, క్రిమిసంహారక రసాయనాల మిత వినియోగం, సేంద్రియ వ్యవసాయం వంటి అంశాలపై పొలాస వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి సౌజన్య వివరించారు. మొక్కజొన్న పంటలో అధికంగా యూరియా వాడటం వల్ల నష్టాలు ఎదురవుతాయని, ఎకరానికి మూడు నుంచి నాలుగు బస్తాలు మాత్రమే వినియోగించాలని సూచించారు. నానో యూరియా వినియోగం ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని రైతులు ఆ దిశగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ రమేష్, ఏఈఓ వినోద్, రైతులు పాల్గొన్నారు.

## కర్మకు కళ్లుంటాయి - మంజుల పత్తిపాటి

**సామాజిక తెలంగాణ**

మన అడుగులు వేసే దారిలో
మన కర్మలే మన నీడలా నడుస్తాయి... గుర్తుంచుకో..!
మాటలకంటే చేతలతో
మన కథలు రాయబడతాయి...గుర్తుంచుకో..!
ఎవరికి హాని కలిగించకుండా
ఒక చిన్న మంచి సాయము చేయి
నీ కర్మ ఫలము మంచి ఫలితాలను ఇస్తుంది..!
అన్యాయంగా అక్రమ ధారుల్లో
కూడబెట్టిన పైకం నీతో రాదు సరికదా...
నీ కర్మ ఫలము నీ చిట్టా తయారు చేసి
భగవంతుడా ఎందుకు ఈ జన్మ అనే విధంగా
సమస్త రోగాలు నొప్పులను బహుమతి గా ఇస్తుంది..!
చిన్న మొక్క నాటితే చెట్టె నీడను ఇచ్చినట్టు
నీ నుండి చిన్న మంచితనం చినుకై పడితే
పచ్చని జీవితం నీ స్వంతం అవుతుంది..!
ఒక చిన్న తప్పు నీ నుండి మొదలయితే
వడ్డీ చక్రవడ్డి తో కలిపి కర్మ నీకు చెడు రూపంలో
అప్పజెప్పుతుంది..!
కర్మ అద్దం లాంటిది
మన మంచి చెడు చూపిస్తుంది...!
కాబట్టి ఓ మనిషి
పైసా అధికార దాహంతో
పక్కవాడిని తొక్కేయకు...
ఎందుకంటే
నేటి కర్మే... రేపటి నీ విధి అవుతుంది..!



## హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసిన పిట్ల మనోహర్



**ఏప్రిల్ 28 మూసాపేట్ (సామాజిక తెలంగాణ)** మాజీ కేంద్ర మంత్రివర్యులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వారి తో పూర్వం జ్ఞాపకాలు గుర్తు చేసుకుని కాసేపు ముచ్చటించారు, మూసాపేట్ పూర్వ అధ్యక్షులు పిట్ల మనోహర్, అలాగే వారు కూడా నా గురించి మ కుటుంబం గురించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పేరుపేరునా మా కుటుంబ సభ్యులను గుర్తు చేసుకున్నారు, మాది గత 35, 40 సంవత్సరాల పరిచయం అని పిట్ల మనోహర్ సంతోషంగా వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు లీగల్ సెల్ నాయకురాలు సద్గుణ రెడ్డి రాష్ట్ర నాయకురాలు సుధారవి,డివిజన్ ఎస్టి మోర్చా అధ్యక్షులు కేతావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం పౌరుడి చేతిలో వజ్రాయుధం లా పనిచేస్తుంది

**-రాష్ట్ర సమాచార కమిషన్ ప్రధాన కమిషనర్ విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి**



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 28 (సామాజిక తెలంగాణ )
ప్రభుత్వ అధికార యంత్రంగాలలో పారదర్శకత, బాధ్యతను కలిగి ఉండేందుకు సమాచార హక్కు చట్టం పౌరుడి చేతిలో వజ్రాయుధం లా పనిచేస్తుందని రాష్ట్ర సమాచార కమిషన్ ప్రధాన కమిషనర్ విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులు, అధికార యంత్రాంగాలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజాస్వామ్య దేశంలో సమాచారం ఉంటేనే ప్రజలకు ఉపయోగమని, అయితే అలాంటి సమాచారాన్ని అందించే బాధ్యత పబ్లిక్ అథారిటీలపై ఉందని అన్నారు. ప్రతి పబ్లిక్ అథారిటీ పారదర్శకంగా, బాధ్యతగా సేవలు అందించేందుకు సమాచార హక్కు చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఇందుకుగాను ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజాసేవకులం అన్న విషయాన్ని మరువరాదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సమాచార హక్కు చట్టంలోని చాప్టర్లు, సెక్షన్లు, ఉపవిభాగాలు తదిత అంశాలపై ఆయా సెక్షన్ల వారిగా కూలంకషంగా వివరించారు. సమాచార చట్టం ప్రకారం సమాచారాన్ని కోరే హక్కు పౌరునికి ఉండడంతో పాటు, రికార్డులను, క్షేత్రస్థాయిలో పనులను తనిఖీ చేసే అధికారం కూడా ఉందని తెలిపారు.అధికార యంత్రాంగాలు పౌరులు కోరినప్పుడే సమాచారం ఇవ్వడం కాకుండా సమాచార హక్కు చట్టం, సెక్షన్ 4(1 )బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చే లా అధికార యంత్రంగాలు తయారు కావాలని, ముఖ్యంగా పబ్లిక్ అథారిటీ బాధ్యతలు, విధులు ,నిర్వర్తించే పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు 4 (1) బి రిజిస్టర్ లను అప్డేట్ చేసుకోవాలని, వీటన్నిటిని ప్రజలకు తెలిసే విధంగా వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. పౌరులు కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత అధికార యంత్రాంగాలపై ఉందని అన్నారు .రాష్ట్రవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం కింద 1,20,000 దరఖాస్తులు వస్తే లక్ష మందికి సమాచారం ఇచ్చిన ఘనత రాష్ట్రానిదని అన్నారు . 15000 నుండి 20వేల వరకు అప్పీల్స్ రాష్ట్ర సమాచార కమిషన్ కు వస్తున్నాయని తెలిపారు. గడచిన పది నెలల్లో 15 వేల కేసులను రాష్ట్ర సమాచార కమిషన్ పరిష్కరించినట్లు ఆయన వెల్లడించారు . కావాలని సమాచారం ఇవ్వని 15




మంది పౌర సమాచార అధికారులపై చర్యలు కూడా తీసుకోవడం జరిగిందని ,ఇప్పటివరకు 18 జిల్లాలను రాష్ట్ర సమాచార కమిషన్ పర్యటించిందని,4,5 సంవత్సరాలకు పాత కేసులు అన్నింటిని పరిష్కరించడం జరిగిందని, ప్రస్తుతం కమిషన్ వద్ద 10 వేల కేసులు పెండింగ్ లో ఉన్నాయని , మే 15 నాటికి రెవెన్యూ, మున్సిపల్ తప్ప తక్కిన అన్ని కేసులు పరిష్కరిస్తామని చెప్పారు. సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరుకున్న సమాచారాన్ని పొందే అవకాశం ఉన్నందున పిఐవోలు ,అధికార యంత్రంగాలు ప్రజల పక్షాన ఆలోచించి అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మూడవ పార్టీ ఇన్ఫర్మేషన్, వ్యక్తులు అడిగే సమాచారం ఇవ్వవలసిన సమాచారం, ఇవ్వకూడని సమాచారం, తదితర వివరాలను తెలియజేశారు .రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం అమలు భారతదేశంలో అమలు చేస్తున్న వివరాలు తెలియజేస్తూ అధికార యంత్రంగాలు, పిఐఓలు సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రపంచంలో సమాచార హక్కు చట్టం అమల్లో భారతదేశం నాలుగో స్థానంలో ఉందని ఆయన వెల్లడించారు. 1766 లో స్వీడన్ దేశంలో సమాచార హక్కు చట్టం కమిషన్ అమలు చేయడం ప్రారంభమైందని, 2005 సంవత్సరంలో భారత దేశంలో ఈ చట్టం అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. మరో సమాచార కమిషనర్ భోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ..



సమాచార హక్కు చట్టం అమలు, ఉద్దేశాలు, 41ఎ కింద ఇచ్చే సమాచారం తెలియజేస్తూ ఎప్పటికప్పుడు 4 (1) (బి) రిజిస్టర్ వివరాలను అప్డేట్ చేయాల్సిన బాధ్యత అధికార యంత్రంగాల పై ఉందని, 60 నుంచి 70% అప్పీల్స్ ఫోర్ వన్ బి పైనే వస్తున్నాయని, మరింత సమర్థవంతంగా చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యతను ఆయన తెలిపారు. మరొక కమిషనర్ పీవీ. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టంలోని 6(3) కింద దరఖాస్తును బాగా పరిశీలించి, చదివి ఇతర పిఐఓలకు పంపించాలని, మొదటి అథారిటీ సరైన విధంగా చర్య తీసుకుంటే రెండవ అప్పులెట్ అథారిటీకి ఎలాంటి అప్పీల్స్ రావని, అలాగే రికార్డులు సరిగా నిర్వహించాలని సూచించారు. చివరగా రాష్ట్ర సమాచార కమిషనర్ మోషిన్ పర్వీన్ మాట్లాడుతూ.. రాష్ట్ర సమాచార కమిషన్ ద్వారా వచ్చే నోటీసులు, వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫోర్ వన్ బి రిజిస్టర్, దరఖాస్తుల రిజిస్టర్, ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ తదితర అంశాలను వివరించారు. సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలులో భాగంగా జిల్లాలో ఎప్పటికప్పుడు దరఖాస్తులను జిల్లా , మండల అధికారులతో సమీక్షించడం జరుగుతున్నదని, అదేవిధంగా అప్పీల్లను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్ట్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఎఫ్ఓ రాజశేఖర్, ఆర్ డి ఓ లు, జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు ఉన్నారు.

# మంచిర్యాలలో ఏబీఏపీ ఆధ్వర్యంలో ఉచిత పెరుగన్నం పంపిణీ

**-సుదూర ప్రాంతాల ప్రజల ఆకలి తీరుస్తున్న అయ్యప్ప భక్తులు**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, (సామాజిక తెలంగాణ),:
మంచిర్యాల జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల ఆకలి తీర్చడానికి ఉచిత పెరుగన్నం పంపిణీ ఏర్పాటు చేసినట్లు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ (ఏబీఏపీ) జిల్లా అధ్యక్షుడు ఎలుక సంతోష్ తెలిపారు.మంగళవారం ఏబీఏపీ ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణ ఐబీ చౌరస్తాలో కల్వకోట దీపిక-సంతోష్ దంపతుల కుమార్తె ప్రణవి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత పెరుగన్నం కేంద్రాన్ని ఏబీఏపీ అన్నదాన ట్రస్ట్ సభ్యులు బేతి తిరుమల్రావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ చుంచు రాజకరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎలుక సంతోష్ మాట్లాడుతూ, ఏబీఏపీ అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో గత 5 సంవత్సరాలుగా ఉచిత పెరుగన్నం పంపిణీ చేయడంతో పాటు మినరల్ వాటర్ పంపిణీ చేస్తున్నామన్నారు. ఏబీఏపీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సేవ, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, అయ్యప్ప ధర్మ తత్వాన్ని చాటుతూ ప్రజల్లో భక్తిభావం పెంపొందిస్తున్నామని తెలిపారు. మానవ సేవే మాధవ సేవగా భావిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధంశెట్టి సత్యనారాయణ, దొంతుల ముఖేష్, కటకం హరీష్, ఏబీఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మట్టపల్లి సంపత్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు నగునూరి శ్రీనివాస్, బొడ్డు లచ్చన్న, ప్రధాన కార్యదర్శి మధుమోహన్, కోశాధికారి బేతి సత్యనారాయణ, కార్యదర్శి సిరిపురం రాజేశం, పీఆర్ఓ భాస్కర్ల రాజేశం, సభ్యులు రఘుపతిరావు, కొండు నర్సింగరావు, తిరుపతిగౌడ్, హరీష్ గౌడ్, కండే ఓంనమోశివాయ, కుడుదుల దేవరాజ్ మరియు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు దివంగత మాజీ మంత్రి శ్రీపతి రాజేశ్వరరావు జ్ఞాపకార్థంతో అన్నదాన ప్రసాద వితరణ



ఏప్రిల్ 28 బి.కె గూడా (సామాజిక తెలంగాణ)
ఆకలితో అలమటించే వారికి ఆపన హస్తం శ్రీనివాసా సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ అని అన్నారు అన్న దాతలు కాణిపాకం గణేష్ టెంపుల్ బోర్డు మెంబర్ శ్రీపతి సతీష్ తన తండ్రి దివంగత మాజీ మంత్రి శ్రీపతి రాజేశ్వరరావు జ్ఞాపకార్థంతో మంగళవారం శ్రీనివాస సమాజసేవ చారిటబుల్ ట్రస్ట్ తరఫునుంచి బగారా రైస్, కుర్మా, పెరుగన్నం, నిమ్మకాయ పచ్చడి, మసాలా వడలు, జిలేబి, కలిపి సుమారు 300 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్నీ నిర్వహించారు, ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ పార్థసారథి ఎండలకు సైతం లెక్కచేయకుండా ప్రజలకు చేసే సేవలు ఎనలేనివని కొనియాడారు, ఈ కార్యక్రమంలో కానూరి జయశ్రీ , బోనాల శ్రీనివాస్ గౌడ్, మురహరి గౌడ్, సోమలింగం ప్రసాద్, బొప్పన ప్రవీణ్, కోట తిరుపతి నాయుడు, యాదగిరి, దేవి, జ్యోతి, సంప్రీత్, తదితరులు పాల్గొన్నారు

## శెట్టిపల్లిలో ఘనంగా హిందూ సమ్మేళనం

**-9 గ్రామాలు,వెయ్యి మందికి పైగా హాజరు.**
**ఐక్యతను చాటిన హిందువులు**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, (సామాజిక తెలంగాణ),:
జైపూర్ మండలం లోని శెట్టిపల్లి గ్రామం లోని కోదండ రామాలయం కేంద్రంగా సోమవారం హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం హిందూ సమ్మేళన సమితి కమిటీ ఆధ్వర్యంలో దాదాపు 9 గ్రామాలు, రామారావుపేట, ఇందారం, టేకుమట్ల, ఎల్కంటి, శెట్టిపల్లి, బెజ్జాల, నర్సింగాపూర్, మద్దులపల్లి, కుందారం గ్రామాల సంయుక్త హిందూ బాంధవుల ఆధ్వర్యంలో ఈ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మందికి పైగా హిందువులు పాల్గొని హిందూ ఐక్యతను చాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ రామదాసు శ్రేయాంశు మహరాజ్ హాజరయ్యారు. ప్రధాన వక్తగా హాజరైన ప్రభుకుమార్ జీ మాట్లాడుతూ హిందువులందరూ ఐక్యంగా ఉంటేనే భవిష్యత్తులో భారతదేశం విశ్వగురు స్థానంలో నిలబడుతుందని సందేశమిచ్చారు. దీనికోసం ఆర్ఎస్ఎస్ చేపట్టిన పంచ పరివర్తన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల హిందూ బంధువులు,గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పిట్ల మనోహార్



ఏప్రిల్ 28 మూసాపేట్ (సామాజిక తెలంగాణ
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు జన్మదిన శుభ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మూసాపేట్ డివిజన్ పూర్వాధ్యక్షుడు పిట్ల మనోహార్ ఆయన అమ్మ వారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో కలకాలం చల్లగా ఉండాలని ఆయన ఇంకా ఉన్నత పదవులను ఆశించాలని కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర లిగల్ సెల్ నాయకురాలు సద్గుణరెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు సుధారవి, డివిజన్ అధ్యక్షులు కేతావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ బిజిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదన్న కలెక్టర్.. ప్రజలకు కీలక సూచనలు



నల్లగొండ బ్యూరో ఏప్రిల్ 28 (సామాజిక తెలంగాణ)
నల్గొండ జిల్లాలో పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి కొరత లేదని కలెక్టర్ బి. చంద్రశేఖర్ స్పష్టం.. అవసరమైన స్టాక్స్ అందుబాటులో ఉన్నాయని అధికారుల సమీక్ష సమావేశంలో వెల్లడి...భయాందోళనలతో ఎక్కువ మొత్తంలో ఇంధనం కొనుగోలు చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి...బంకుల్లో "నో స్టాక్" బోర్డులు పెట్టొద్దని యజమానులకు ఆదేశం..క్యాన్లలో పెట్రోల్, డీజిల్ విక్రయాలకు అనుమతి లేదని స్పష్టం...ఇతర రాష్ట్రాల వాహనాలు భారీగా కొనుగోలు చేయకుండా సరిహద్దు చెక్‌పోస్టులకు అలర్ట్...వరి కోతలు, ధాన్యం రవాణా, హార్వెస్టర్లకు ఇంధన సరఫరాలో ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశం...ప్రతి రోజు సరఫరాల పర్యవేక్షణకు ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు సూచన...ఎక్కడైనా క్యూలైన్లు కనిపిస్తే వెంటనే కారణాలు తెలుసుకుని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం...నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

## సీనియర్ జర్నలిస్ట్ మరియు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క సీపీఆర్‌ఓగా పనిచేసిన మధుసూదన్ గుండెపోటుతో మరణించారు





నల్గొండ బ్యూరో ఏప్రిల్ 28 ల (సామాజిక తెలంగాణ)
ఈ సందర్భంగా నేడు మిర్యాలగూడ పట్టణంలో ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి , నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన వారికి ఆర్థిక సహాయం అందజేసిన

-చైర్మన్ పడాల శ్రీనివాస్




భువనగిరి,ఏప్రిల్ 28 సామాజిక తెలంగాణ
బీడీఎఫ్,మరియు మైత్రి అకాడమీ నల్లగొండ వారి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణం లోని,శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల వారి సౌజన్యం తో,26/4/26 ఆదివారం రోజున నిర్వహించిన,ఉచిత డిప్లమ కోర్సులు,పాలిటెక్నిక్ మోక్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక వైష్ణవి కలాశాల చైర్మన్ ముఖ్య అతిధిగా విచ్చేసి నగదు పురస్కారం అందించడం జరిగింది.మొదటి బమమతి సార. సాయి,మాధవ్ గౌడ్ (2500)రెండవ బహుమతి సార ఉదిత్ కుమార్ (500,3,వ బహమతి షేక్ మొహమ్మద్ ఫర్హాన్ లకు అందించడం) జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మధిర మల్లేశం మాట్లాడుతు విద్యార్థులు పోటీ ప్రపంచం లో ముందుండాలని అన్నారు. విద్యార్థుల్లో ఉండే సృజనాత్మకతను బయటికి తీయడానికి ఎటువంటి మాక్ టెస్టులు,దోహదపడతాయని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మరియు అద్యాపక బృందం మెరుగు మధు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వివేక్



మందమర్రి ఏప్రిల్ 28, (సామాజిక తెలంగాణ):
మందమరి పట్టణంలో ఇటీవల వడదెబ్బతో మృతి చెందిన బండారి రాజేష్ గౌడ్ కుటుంబాన్ని మంగళవారం మంత్రి వివేక్ వెంకటస్వామి పరామర్శించారు.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ మేనల్లుడు రాజేష్ గౌడ్ కావడంతో మంత్రి స్వయంగా ఇంటికి వెల్లి ఉపేందర్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొత్తుకు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్, బుర్ర ఆంజనేయులు గౌడ్, రాయబారపు కిరణ్, సామ్యూల్, శ్రీనివాస్, రాజేష్,క్రాంతి,కుమార్, శ్రీనివాస్,అరుణ్, గంగాధర్,తదితరులు, పాల్గొన్నారు.

# లండన్ లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**-గులాబీ జెండా - కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష**
**- బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు ఎన్నారైలు**
**- ఎన్నారై బీఆర్ఎస్ నాయకులు అనిల్ కూర్మాచలం & నవీన్ రెడ్డి**





సామాజిక తెలంగాణ సిరిసిల్ల ప్రతినిధి
బీఆర్ఎస్ పార్టీ 26వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా లండన్ లో ఎన్నారై బీఆర్ఎస్ యూకే ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి గులాబీ జెండా పండుగ నిర్వహించి, అమరవీరులకు, జయశంకర్ సర్ ని స్మరించుకొని నివాళుర్పించి, ఎన్నారైలంతా జై తెలంగాణ.. జై బీఆర్ఎస్.. జై కేసీఆర్.. జై జై కేసీఆర్ నినాదాలతో మార్మోగించారు. అనంతరం కేక్ కట్ చేసి బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ప్రారంభించారు. యూకే లోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ఎందరో తెలంగాణ ఎన్నారైలు, ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి, ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారందరికీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భారీగా తెలంగాణ ఎన్నారైలు పార్టీలో చేరినట్టు సంయుక్త కార్యదర్శి నవీన్ మాదిరెడ్డి, తెలిపారు. కేసీఆర్ - కేటీఆర్ నాయకత్వంలో పనిచేయాలనే సంకల్పంతో పార్టీలో చేరుతున్నామని, అలాగే తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్షా అని భావిస్తున్నట్టు ఎన్నారైలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా క్షేత్రస్థాయిలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్తలకు నాయకులకు ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. మన ఇంటి పార్టీ మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి , పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన బీఆర్ఎస్ పార్టీని మనం కాపాడుకోవాలని, కెసిఆర్ నాయకత్వమే మనకు శ్రీరామ రక్షా అని ఎన్నారై బీఆర్ఎస్ యూకే కమ్యూనిటీ అఫైర్స్ చైర్ పర్సన్ రమేష్ ఎసెంపల్లి, తెలిపారు. నాటి ఉద్యమం నుండి నేటి వరకు లండన్ నుండి ప్రత్యేక కార్యాచరణతో అనుక్షణం పార్టీ వెంట ఉన్నామని, అవకాశం కల్పించిన కేసీఆర్ కి, కేటీఆర్ కి ఇతర పార్టీ పెద్దలకు కార్యదర్శి సురేష్ గోపతి, కృతజ్ఞతలు తెలిపారు. 26 సంవత్సరాల గులాబీ పండగ వేళ అన్ని సందర్భాల్లో పార్టీ వెంట ఉన్న ప్రతీ కార్యకర్తలకు, అలాగే లండన్ లో మమ్మల్ని ప్రోత్సహించి నడిపించిన ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్, కూర్మాచలం కి, ప్రతీ ఎన్నారై బీఆర్ఎస్ బాధ్యులకు సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ కటికనేని, కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే వరకు కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేసే వరకు అలుపెరగకుండా పోరాటం చేస్తామని కార్యదర్శి అబ్దుల్, జాఫర్, తెలిపారు. రాబోయే తరాలకు బీఆర్ఎస్ పార్టీ చరిత్రను, కేసీఆర్ పోరాటాన్ని తెలియజేసేలా కృషి చేస్తామని, యువతరమంతా కేసీఆర్ - కేటీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుందని, పార్టీ బలపర్చడానికి ఎన్నారై బీఆర్ఎస్ యూకే యువజన విభాగం ప్రత్యేకంగా కృషి చేస్తుందని సంయుక్త కార్యదర్శి అబ్దుల్ ఖుదూస్ తెలిపారు. తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్షా, తెలంగాణ ప్రజల కోసం పని చేసేది, అన్ని సందర్భాల్లో తెలంగాణ ప్రజల పక్షాన నిలిచింది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని, బీఆర్ఎస్ పార్టీని కెసిఆర్ నాయకత్వాన్ని నమ్మిన ప్రజలకు మేలే జరిగిందని కాబట్టి మనమంతా కేసీఆర్ వెంటే ఉండాలని, ఎన్నారైలంతా కేసీఆర్ వెంటే ఉన్నారని ఏన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్, కూర్మాచలం, తెలిపారు.

# ఏన్కూర్ లో నకిలీ డాక్టర్ ఆగడాలు అమాయక గిరిజనుల ప్రాణాలతో చెలగాటం


**-మాయ మాటలుతో మాయల పకీరు అవతారం ఎత్తిన నరేష్ డబ్బుకు కక్కుర్తి. డబ్బుంటే పిచ్చి**





ఏన్కూర్ (ఖమ్మం ప్రతినిధిబ్యూరో) ఏప్రిల్ 29 (సామాజిక తెలంగాణ న్యూస్) :
ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలం గిరిజన ప్రాంతమే లక్ష్యంగా చేసుకొని కొలిశెట్టి నరేష్ అనే ఒక RMP డాక్టర్ సాగిస్తున్న అరాచకాలు విస్తుగొలుపుతున్నాయి. తక్కువ కాలంలోనే 100 కోట్ల రూపాయలే లక్ష్యంగా, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి సాగిస్తున్న ఈ దందా వెనుక ఉన్న భయంకరమైన నిజాలు బయటకు వస్తున్నాయి. అసలేం జరుగుతోంది? (ప్రజల ఆవేదన) డ్రగ్స్ బానిసలుగా చేస్తున్న వైనం: తాను స్వయంగా కనిపెట్టిన మందులంటూ, ప్రజలకు డ్రగ్స్ (మత్తు పదార్థాలు/స్టెరాయిడ్స్) అలవాటు చేస్తూ వారిని ఆ మందులకు బానిసలుగా మారుస్తున్నాడు. దీనివల్ల బాధితుల ఆరోగ్యం క్షీణించి, కిడ్నీలు, లివర్ వంటి కీలక అవయవాలు దెబ్బతింటున్నాయి. ప్రచార ఆర్భాటం - సోషల్ మీడియా మాయాజాలం: పెయిడ్ ఆర్టిస్టులతో వీడియోలు చేయిస్తూ, తాను ఒక గొప్ప వైద్యుడినని, సెలబ్రిటీనని బిల్డప్ ఇచ్చుకుంటూ అమాయక ప్రజలను బుట్టలో వేసుకుంటున్నాడు. ముఖ్యంగా ఇతని పెట్టిన సోషల్ మీడియాలో పోస్టులు కి ఆకర్షితులై మన పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుండి చాలామంది ప్రజలు రోజు వందల సంఖ్యలో ఇతని దగ్గరికి వస్తున్నారు లక్షల్లో డబ్బులు ఇతనికి కట్టి వెళ్తున్నారు ఇతని మీద పక్క రాష్ట్రంలో కూడా కంప్లైంట్ ఇవ్వడానికి అక్కడ ప్రజలు సిద్ధంగా ఉన్నారు నిన్న జరిగిన పుట్టినరోజు వేడుకలే దీనికి నిదర్శనం. రాజకీయకులు తెలుసు అని చెప్పుకోవడం: స్థానిక రాజకీయ నాయకులకు భారీగా ముడుపులు చెల్లిస్తూ, వారి అండతో చట్టాన్ని అపహాస్యం చేస్తున్నాడు. బాధితులు ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా, ఆ ఫిర్యాదులు బుట్టదాఖలు అవుతున్నాయి. ప్రజల డిమాండ్ - ప్రభుత్వానికి హెచ్చరిక ప్రజల రక్తాన్ని తాగుతూ, వారిని ఆర్థికంగా మరియు శారీరకంగా నిర్వీర్యం చేస్తున్న కొలిశెట్టి నరేష్‌పై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి: CBI ఎంక్వైరీ: ఈ 100 కోట్ల సామ్రాజ్యం వెనుక ఉన్న అసలు మూలాలను బయటకు తీయడానికి సీబీఐ విచారణ జరిపించాలి. ACB & ఇంటెలిజెన్స్ సోదాలు: సదరు వ్యక్తి బ్యాంక్ ఖాతాలు, ఆస్తులు మరియు అతని కుటుంబ సభ్యుల పేరిట ఉన్న బినామీ ఆస్తులపై వెంటనే ఏసీబీ రైడ్స్ నిర్వహించాలి. డ్రగ్ కంట్రోల్ అధికారుల తనిఖీ: అతను తయారు చేస్తున్న మందుల్లో ఏయే ప్రమాదకర రసాయనాలు ఉన్నాయో తేల్చడానికి వెంటనే ల్యాబ్ పరీక్షలు నిర్వహించి, అతని క్లినిక్ సీజ్ చేయాలి.చిల్లర రాజకీయాలు. చోట నాయకులు ఈ దందాలో వాటాలు అందుకుంటున్న నాయకుల ముసుగులు తొలగించి, వారిపై కూడా కేసులు నమోదు చేయాలి. మాయల పకీరులా నటించడం ఆరోగ్యాన్ని ఇచ్చే దేవుడిలా నటించి, ప్రాణాలు తీసే యముడిగా మారుతున్న కొలిశెట్టి నరేష్ వంటి వారిని ఉపేక్షించడం అంటే, సమాజానికి తీరని ద్రోహం చేయడమే. తెలంగాణ ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ తక్షణమే స్పందించాలి. లేనిపక్షంలో ఏనుకూరు ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నారు."

# చింతల చంద్రయ్య కు అశ్రునివాళి





హైదరాబాద్, ఏప్రిల్ 28, సామాజిక తెలంగాణ:-
బీబీనగర్ మండల పరిధిలోని వెనికిరాల గ్రామ సర్పంచ్ చింతల నాగలక్ష్మీ, లక్ష్మీనారాయణ తండ్రి ఆనారోగ్యంతో మరణించడంతో ఆకుటుంబాన్ని పరామర్శించిన ఎం.వి. ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్ వెంకట్ రెడ్డి వెంకిర్యాల గ్రామ వాస్తవ్యులు, ప్రముఖ స్వచ్ఛంద సేవకులు డాక్టర్ శ్రీశైలం చింతల కుటుంబానికి పితృ వియోగం సంభవించింది. చింతల శ్రీశైలం, లక్ష్మీనారాయణ, వెంకటేశం ల తండ్రి చింతల చంద్రయ్య అనారోగ్యంతో తుది శ్వాస వదిలారు. తమ కుమారులను సమాజ సేవకులుగా తీర్చిదిద్ది, వారు ప్రజల్లో మంచి పేరు పొందడం చూసి ఎంతో సంతోషంగా జీవించిన ఆయన మరణం కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు తీవ్ర లోటుగా బందు మిత్రుల కు మిగిలింది.ఆయన మరణవార్త తెలిసిన ప్రముఖులు, బంధువులు అంత్యక్రియలకు హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అశ్రునయాలతో కుటుంబ సభ్యులు కొడుకులు కోడళ్ళు శ్రీశైలం ఇందుమతి, లక్ష్మీనారాయణ నాగలక్ష్మి, వెంకటేష్ విజయ బాను మనుమలు మరియు మనుమరాలు శ్రీకర్, శివశివాణి, శ్రీకాంత్, సింధు శరణ్య, ఆదిత్య (తేజ్), విశాల్ కుమార్, వికాస్ కుమార్.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**-"హెల్మెట్ - మీ ప్రాణ రక్షకుడు**
**సీటు బెల్ట్ -మీ కుటుంబానికి భరోసా"**
**- భద్రతే ప్రాణ రక్షణ**
**పస్రాలో పోలీసుల విస్తృత వాహన తనిఖీలు**
**-గోవిందరావుపేట( పస్రా)**

ములుగు జిల్లా ములుగు జిల్లా సామాజిక తెలంగాణ

గోవిందరావుపేట మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం పోలీసులు విస్తృత వాహన తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకే ఆదేశాలు, డీఎస్పీ కిషోర్ సూచనల మేరకు పస్రా సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో ప్రధాన కూడలి వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో వాహనదారుల నిర్లక్ష్యం. ముఖ్యంగా కార్ డ్రైవర్లు సీటు బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా రాష్ డ్రైవింగ్ చేయడం, త్రిబుల్ రైడింగ్ చేయడం వంటి ఘటనలు కనిపించాయి. కొన్ని సందర్భాల్లో ఎలక్ట్రిక్ స్కూటీలపై ప్రయాణించే వారు





కూడా హెల్మెట్ ధరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు."మేము దగ్గర్లోనే వెళ్తున్నాం", "ఇక్కడే స్థానికం" వంటి సాకులు చెబుతూ హెల్మెట్ ధరించకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అధికారులు తెలిపారు. అయితే ప్రమాదం ఎప్పుడు, ఎక్కడ జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. అలాంటి సమయంలో తలకు తీవ్ర గాయాలు తగిలి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పోలీసులు హెచ్చరించారు. పోలీసులు వాహనదారులకు స్పష్టంగా తెలియజేసిన ముఖ్య విషయాలు: హెల్మెట్ ధరించడం ప్రతి ద్విచక్ర వాహనదారికి తప్పనిసరి.కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి. త్రిబుల్ రైడింగ్ పూర్తిగా నిషేధం. రాష్ డ్రైవింగ్ ప్రాణాలకు ప్రమాదకరం ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత.ఈ సందర్భంగా పోలీసులు రోడ్డుభద్రత నియమాలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జరిమానాలు మాత్రమే కాకుండా, లైసెన్స్ రద్దు వంటి చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట. రోడ్డు ప్రమాదాలు ఒక్క క్షణంలో జీవితాలను మార్చేస్తాయి. చిన్న నిర్లక్ష్యం పెద్ద విషాదానికి దారి తీస్తుంది. కాబట్టి ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా తన ప్రాణం మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా రక్షించాలి.

ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన
"హెల్మెట్ -- మీ ప్రాణ రక్షకుడు
సీటు బెల్ట్ -- మీ కుటుంబానికి భరోసా"
పోలీసుల సూచనలు కేవలం నిబంధనలు కాదు...
అవి మీ జీవితాన్ని కాపాడే రక్షణ కవచం.

ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి రోడ్డు భద్రతకు సహకరించాలి అన్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జైపూర్ నూతన ఎస్సైగా ఎల్. భూమేష్

**-రామగుండం కమిషనరేట్‌లో ఎస్.ఐ. ల బదిలీలు.**


C. No.A1/2576/SI-Transfer/2026
C.O.O.No.560/2026

Office of the
Commissioner of Police,
Ramagundam, Dt: 27.04.2026

ORDER

Sub:- Police Commissionerate, Ramagundam – Transfer and posting of SIs of Police, Ramagundam Commissionerate - Orders – Issued.

Ref:- Order C.No.E1/01/Zone-I/2026, ZOO.No.162/2026, dt.27.04.2026 of the Commissioner of Police, Ramagundam I/c DIG, Zone-I Kaleshwaram Ramagundam

In pursuance orders
Inspectors of Police, Ramagundam Commissionerate are transferred and posted to the places noted against them at Column No. (04) with immediate effect on administrative grounds.

| Sl. No. | Name of the SI S/Sri | Working Place | Posted to |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1 | L. Bhoomesh | VR, Ramagundam Commissionerate | SHO, Jaipur PS |
| 2 | Gummula Rajashekar | SHO, Jaipur PS | SI-I, Chennur PS |

The Officers Concerned are instructed take necessary action accordingly and inform the date of relieving and reporting of the above SIs of Police to this office without fail for record.

Commissioner of Police,
Ramagundam.

To:
The above individuals through concerned.
Copy to the Circle Inspr. of Police, Jaipur.
Copy to the Inspr. of Police CSB Ramagundam.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, (సామాజిక తెలంగాణ),:
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఉప-పరిశీలకుల (ఎస్.ఐ.)ను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జైపూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా పనిచేస్తున్న ఎస్.ఐ. గుమ్ముల రాజశేఖర్ బదిలీ అయ్యారు. ఆయనను చెన్నూర్ పోలీస్ స్టేషన్‌కు ఎస్.ఐ.-1 గా బదిలీ చేశారు.ఆయన స్థానంలో రామగుండం కమిషనరేట్‌లో వీఆర్ గా ఉన్న లింగంపల్లి భూమేష్ ను జైపూర్ పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్‌హెచ్‌ఓ గా నియమించారు.ఈ మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తక్షణమే అమల్లోకి వచ్చేలా ఉత్తర్వులు జారీ చేశారు. సంబంధిత అధికారులు రిలీవ్, రిపోర్టింగ్ తేదీలను కార్యాలయానికి తెలియజేయాలని ఆదేశించారు.

# "అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను విజయవంతం చేయండి

**-నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేవరకు పోరాటం**
**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి**
**పానుగంటి పర్వతాలు.. శంషాబాద్**




సామాజిక తెలంగాణ:
నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాడాలని పిలుపుతో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు. మంగళవారం శంషాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో నర్రగిరి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులతో కలిసి మేడే పోస్టరు విడుదల చేశారు ఈ సందర్భంగా పర్వతాలు.మాట్లాడుతూ.... నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడూలను రద్దు చేసే వరకు కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించాలని కార్మిక వర్గానికి చంద్రయ్య పిలుపునిచ్చారు రంగారెడ్డి జిల్లాలో లక్షలాది మంది కార్మికులు ఉన్నారని వారందరి తరఫున ఏఐటీయూసీ పోరాడాలని ఆయన తెలిపారు మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అన్ని రంగాల కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ఆయన వాపోయారు కాంట్రాక్టర్లు కార్మికులపై పెత్తనం చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను నాలుగు లేబర్ కోడుల రద్దు చేసే పోరాట కేంద్రంగా కార్మిక వర్గం మేడేను నిర్వహించాలని తెలిపారు కరపత్రం.విడుదల చేసిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి.సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నరగిరి మండల నాయకులు ప్రవీణ్ కుమార్ గౌడ్ రాజేందర్ గౌడ్. శ్రీను కార్మికులు పాల్గొన్నారు

# డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుంది

**-సమాజంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి**
**-అనవసర ఆకర్షణలకు లోనైతే బాలికల భవిష్యత్తు అంధకారం.**
**- ములుగు జిల్లా జిల్లా సామాజిక తెలంగాణ**
**ఎస్ఐ తాజుద్దీన్**

గోవిందరావుపేట (పస్రా), ఏప్రిల్ 28
డ్రగ్స్ వినియోగం యువత బంగారు భవిష్యత్తును నాశనం చేస్తుందని, సమాజంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎస్ ఐ తాజుద్దీన్ పిలుపునిచ్చారు.ములుగు జిల్లా ఎస్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ రవీందర్ సూచనల మేరకు.పసర సిఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్ ఐ తాజుద్దీన్ పోలీస్ శాఖ మరియు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సంయుక్తంగాప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా గోవిందరావుపేట మండలంలోని రంగాపురం గ్రామంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారుల ద్వారా నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తూ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బాలల భద్రత, సంరక్షణ మరియు డ్రగ్స్ నిర్మూలన




వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధికారులు అధ్యక్షత వహించి, కార్యక్రమ లక్ష్యాలను వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ తాజుద్దీన్. మరియు ఐసిడిఎస్ సిడిపిఓ విజయ మాట్లాడుతూ, "బాలికలు అనవసరమైన ఆకర్షణలకు లోనైతే వారి అందమైన భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు. యువతలో సరైన అవగాహన, నైతిక విలువలు పెంపొందించడం సమాజ అభివృద్ధికి అత్యంత అవసరమని తెలిపారు. కిశోర బాలికలు తమ ఆరోగ్యం, భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య ఆహారం, శుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వివరించారు. చిన్న వయస్సులో కలిగే ప్రేమ, ఆకర్షణ వంటి భావోద్వేగాలను అర్థం చేసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో మొబైల్ వినియోగంపై నియంత్రణ అవసరమని, అనుమానాస్పద వ్యక్తులతో ఆన్లైన్‌లో సంబంధాలు పెట్టుకోవద్దని హెచ్చరించారు.అలాగే బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, అవి బాలికల భవిష్యత్తును దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టాల గురించి వివరించి, ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, సమాజంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చివరగా, 18 సంవత్సరాల లోపు బాలబాలికలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్లు 1098 / 112 కు కాల్ చేయాలని సూచించారు 'ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమ్మక్క, ఉప సర్పంచ్ శ్రీను, ఐసిడిఎస్ సీడీపీవో విజయ, సోషల్ వర్కర్ జ్యోతి, డీసీపీఓ ఓంకార్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు, గ్రామ పెద్దలు, కౌన్సిలర్ సంధ్య పోలీసు సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, యువత గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మేయర్ డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు కో-ఆప్షన్ సభ్యులకు ఘన సన్మానం



(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామజిక తెలంగాణ పత్రిక) ఏప్రిల్-28
కరీంనగర్ నగరంలోని 47వ డివిజన్ రాంనగర్ లోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి మరియు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం సందడి నెలకొంది.స్థానిక కార్పొరేటర్ గాజ రమ-శివరాం గారి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు మరియు కో-ఆప్షన్ సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రజాప్రతినిధులను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి-డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మరియు గాజ రమ-శివరాం(47వ డివిజన్),బండారి వేణు(51వ డివిజన్),కర్రె పద్మ-అనిల్(48వడివిజన్), బండ రమణారెడ్డి(22వ డివిజన్),ఇటీవలే ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులు కన్న కృష్ణ,చిగిరి రవి,ఎలగందుల నందకుమార్,మరియు సర్దార్ బల్బీర్ సింగ్ మరియు స్థానిక నాయకులు,భక్తులు మరియు డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# SIR సర్వే పై ఇప్పటికే దేశ వ్యాప్తంగా అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి - ఎమ్మెల్యే తలసాని

ఏప్రిల్ 28 వెస్ట్ మారేడ్పల్లి (సామాజిక తెలంగాణ)
ఓటరు జాబితా సవరణ కోసం మే 1 నుండి నిర్వహించే ఇంటింటి సర్వే (SIR) కార్యక్రమం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మాజీమంత్రి, బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ SIR సర్వే పై ఇప్పటికే దేశ వ్యాప్తంగా అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని సర్వే సమయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మే 1 వ తేదీ నుండి ఎన్నికల సంఘం ఆధ్వర్యంలోని అధికారులు



ఇంటింటికీ వచ్చి కుటుంబ సభ్యుల వివరాలు ఓటరు జాబితాతో సరి చూసుకుంటారని చెప్పారు. ఇంటింటి సర్వే కు వచ్చే అధికారుల (BLO) లతో సమన్వయం చేసుకునేందుకు గాను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ కు ఒకరు చొప్పున ఏజెంట్ లుగా నియమిస్తున్నట్లు వివరించారు. ఇందుకు గాను ఏజెంట్ గా నియమించడం కోసం బూత్ పరిధిలోని నివాసాలు, ఓటర్ల గురించి పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న వారిని గుర్తించి వారి వివరాలతో కూడిన జాబితాను అందజేయాలని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓటర్ల జాబితా ప్రకారం మీ మీ ప్రాంతాలలోని ఓటర్లను సర్వే సమయంలో అధికారులతో వ్యవహరించాల్సిన తీరు, అందించాల్సిన సమాచారం గురించి అవగాహన కల్పించాలని చెప్పారు. సర్వే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించకుంటే జరిగే నష్టాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి నూతన ఓటరుగా నమోదు చేయించుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు.

# కార్లు టింటెడ్ గ్లాస్ బ్లాక్ ఫిల్మ్ పై బేగంపేట్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్

**-పాల్గొన్న డిసిపి కే. రాహుల్ రెడ్డి, అదనపు డీసీపీ షాకీర్ హుస్సేన్, ఏసిపి జి.శంకర్ రాజ్ నేతృత్వంలో తనిఖీలు**




ఏప్రిల్ 28 బేగంపేట్ (సామాజిక తెలంగాణ) మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మల్కాజ్‌గిరి ట్రాఫిక్-× డిసిపి కె. రాహుల్ రెడ్డి సూచనలతో మంగళవారం బేగంపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మల్కాజ్గిరి అదనపు డిసిపి షాకీర్ హుస్సేన్, తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసిపి జి.శంకర్ రాజ్ ఆధ్వర్యంలో శబ్ద కాలుష్యం సైలెన్సర్ల,నంబర్ ప్లేట్ ఉల్లంఘన, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనం నడపడం ట్రాఫిక్ ఉల్లంఘనల పై బేగంపేట ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి ముఖ్య ప్రాంతాలలో వాహనదారులు, ప్రజల భద్రత దృష్ట్యా చర్యలలో భాగంగా హెచ్‌పిఎస్ అవుట్‌గేట్, రసూల్‌పురా, సిటిఓ జంక్షన్ మరియు బోయిన్ పల్లి వద్ద టింటెడ్ గ్లాస్/బ్లాక్ ఫిల్మ్‌పై ఈ ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టమన్నారు. ఈ సందర్భంగా టింటెడ్ గ్లాస్/బ్లాక్ ఫిల్మ్ కలిగివన్న 150 వాహన యజమానులపై కేసులు నమోదు చేసినట్లు తెలియజేశారు. ఈ తనిఖీల్లో బేగంపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.జానకి రాముడు, సబ్ ఇన్స్పెక్టర్లు ఇ. హరీష్ గౌడ్, శివరాజ్, అశోక్ రెడ్డి, దేవిదాస్, సతీష్, ట్రాఫిక్ కానిస్టేబుల్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిత్రకళా పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆర్ట్ డైరెక్టర్ శేష బ్రహ్మం

**-మే నెలలో మంచిర్యాలలో చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ పోటీలు**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, (సామాజిక తెలంగాణ),: మంచిర్యాల జిల్లా కేంద్రంగా పనిచేస్తున్న చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మే నెలలో నిర్వహించబోయే చిత్రకళా పోటీల పోస్టర్‌ను హైదరాబాద్‌లో అంతర్జాతీయ చిత్రకారుడు, సినిమా ఆర్ట్ డైరెక్టర్ ఏలూరి శేష బ్రహ్మం సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, చిత్రకళపై పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు వారిలో చిత్రకళపై మక్కువ పెంచేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ఈ పోటీలకు నర్సరీ నుంచి డిగ్రీ, ఆపై చదువుతున్న వారందరూ అర్హులు, మొత్తం 5 కేటగిరీల్లో పోటీలు జరుగుతాయని, ప్రతి కేటగిరీకి రెండు స్పెషల్ ప్రైజ్‌లు ఉంటాయని,పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రం, మెడల్ అందజేస్తారని తెలియజేశారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు 9908149591 ఈ నంబర్‌కు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులు కుమార్, బోస్, ప్రదీప్, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య తీర్చిన మంత్రి టేకుమట్ల 8 వ వార్డుకు బోరు మంజూరు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, (సామాజిక తెలంగాణ),: జైపూర్ మండలం టేకుమట్ల గ్రామం లో 8 వ వార్డులో నెలకొన్న తాగునీటి ఎద్దడి సమస్యను కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్ బల్ల వెంకటేష్, ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ త్రాగునీటి సమస్య గురించి మంత్రిగారికి వివరించాక ఆయన వెంటనే స్పందించి గ్రామానికి బోరు మంజూరు చేశారని,ప్రజల సమస్యల పరిష్కారంలో మంత్రి చూపిన చొరవ అభినందనీయమని, ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వార్డు సభ్యులతో కలసి అభినందనలు తెలియజేశారు. బోరు మంజూరు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టేకుమట్ల సర్పంచ్ బల్ల వెంకటేష్, ఉప సర్పంచ్ గోనె ప్రవీణ్, డీసీసీ సెక్రటరీ గోనె నర్సయ్య, 8 వ వార్డు సభ్యురాలు పాత స్రవంతి, వార్డు సభ్యులు జలంపల్లి మల్లేష్,గోనె అశోక్, అరుకుట శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ మారుతి, పాత ప్రశాంత్, భాస్కర్ల వినోద్, ఈగ సురేందర్, రామచందర్, పంచాయితీ సిబ్బంది,మరియు స్థానిక గ్రామ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన దేవరకొండ మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులను శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

సామాజిక తెలంగాణ ఏప్రిల్ 28 ఎస్ 10 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

మున్సిపాలిటీ కో ఆప్షన్ ఎన్నికను పురపాలిక కార్యాలయంలో చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కమీషనర్ పూర్ణ చందర్ గారి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం మరియు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో పాల్గొని,నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేవరకొండ మున్సిపాలిటీ నాలుగురు కో ఆప్షన్ సభ్యులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఎన్నికైన సభ్యులు దేవరకొండ పట్టణ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై కౌన్సిల్ సభ్యులకు సలహాలు సూచనలు అందజేయాలని కోరారు. కాంగ్రెస్ తరుపున బరిలో నిలిచిన నాలుగురు కోఆప్షన్ సభ్యులు ఏకగ్రీవంగా విజయం సాధించడంతో తమ పాలకవర్గానికి మరింత బలం చేకూరిందని తెలిపారు. ఎన్నికల్లో 12 మంది కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులతోపాటు ఆరుగురు బీఆర్ఎస్ సభ్యులు, ఒక్కరు ఇండిపెండెంట్, ఒక్కరు బీజేపీ కూడా మద్దతు తెలుపుతూ చేయి ఎత్తి బలపరచడంతో నాలుగు స్థానాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కైవసం చేసుకుంది.









1. జనరల్ (జనరల్) – గార్లపాటి దామోదంY S/o శివ లింగం
2. జనరల్ (మహిళా) – నేతాళ్ళ భాగ్యలక్ష్మి W/o శ్రీనివాసులు
3. మైనారిటీ (జనరల్) – వీణ. మైనోద్దిన్ S/o అమిరోద్దిన్
4. మైనారిటీ (మహిళా) – ఏకుల శిపోరమ్మ W/o సుదర్శన్

సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించాలని కో ఆప్షన్ సభ్యులను సూచించారు. దేవరకొండ మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన సభ్యులందరికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో మీ అనుభవం, నిబద్ధత దేవరకొండ పట్టణ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ఆకాంక్షించారు. దేవరకొండ మున్సిపాలిటీలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛత, పారదర్శక పాలన కోసం మీరు చిత్తశుద్ధితో కృషి చేస్తారని నమ్ముతున్నాను. దేవరకొండ అభివృద్ధి పథంలో మీరు ముందుకు సాగేందుకు నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. మనందరం ఐక్యతతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం. మీ భవిష్యత్ కార్యక్రమాలు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ ఛైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# యేసు క్రీస్తు దయతో అందరూ బాగుండాలి

**-రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి**







మందమర్రి ఏప్రిల్ 28, (సామాజిక తెలంగాణ): యేసు క్రీస్తు దీవెనలతో అందరం బాగుండాలని రాష్ట్ర గనులు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో మంగళవారం చర్చి నిర్మాణా భూమి పూజ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు అంటేనే క్షమించే స్వభావం ఇతరులకు మేలు చేసే స్వభావమని పేర్కొన్నారు. యేసు క్రీస్తు సూక్తులు చాలా విలువైనవని ఎప్పుడు ఎదుటి వాళ్ళను గౌరవించాలని ఎదుటి వారికి సేవ చేయాలని తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని వాటి సూక్తులతో ఉంటాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో పట్టణంలో పేదవాళ్లకు ఉచితంగా ఇంటి నిర్మాణాన్ని చేస్తూ ఇందిరమ్మ ఇంటి పేరుతో ఈ పథకాన్ని చేపట్టడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి పథకాలు ఎక్కడా లేవని, పేదవాళ్ళు ఇందిరమ్మ ఇంటిలోకి వెళ్లి సంతోషంగా ఆనందంతో ఉన్నారని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ విజయమని అన్నారు. గత ప్రభుత్వం కేవలం డబల్ బెడ్ రూమ్ అంటూ కట్టిందని అవి ఇప్పటికే నిరుపయోగంగా ఉన్నాయని మండిపడ్డారు. కేటీఆర్ కు హరీష్ రావుకు రాజకీయ పరిజ్ఞానం లేదని వారు టీఆర్ఎస్ హయంలో దోచుకుని దాచుకోవడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. అభివృద్ధి అంటేనే కేరాఫ్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను చిత్రహింసలు పెట్టిందని కార్మికుల హక్కులను కాల రాసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను అక్కున చేర్చుకున్నదాన్ని పేర్కొన్నారు. ఇకపై ఆర్టీసీ ఉద్యోగులంతా ప్రభుత్వ ఉద్యోగులేనని ఇక వారి జీవితాల్లో వెలుగు ఉంటుందని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ప్రతి ఒక్క పేదవారికి ప్రభుత్వ పథకాలు అదేవిధంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. చెన్నూరునియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఆదర్శంగా మారుస్తానని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్,మరియు పెద్దలు,స్థానిక కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సమావేశంలో సమస్యలపై కౌన్సిలర్ ఘాటైన ప్రశ్నలు

సామాజిక తెలంగాణ ఏప్రిల్ 28 ఇల్లందు

ఇల్లందు మంగళవారం జరిగిన మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ కోర్లపాటి శివకిరణ్ పట్టణ ప్రజలను వెంటాడుతున్న ప్రధాన సమస్యలపై ఘాటుగా స్పందించారు. గత ఏడాది కాలంలో మరణించిన ఐదుగురు మున్సిపల్ కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలు ఇప్పటికీ ఎందుకు చెల్లించలేదని అధికారులను ప్రశ్నించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వారి కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోతుంటే మున్సిపాలిటీ ఎందుకు స్పందించడంలేదని నిలదీశారు. అలాగే బాధిత కుటుంబాలకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదే సందర్భంలో పట్టణంలోని 105 మంది కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలు జమ కాకపోవడం ఏమిటని ప్రశ్నిస్తూ ఈ నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని మండిపడ్డారు. ఇక అక్రమంగా కొనసాగుతున్న పంపు కనెక్షన్లపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నిస్తూ వాటిని క్రమబద్ధీకరించి నీటి సదుపాయం కల్పిస్తే మున్సిపల్ ఆదాయం కూడా పెరుగుతుందని సూచించారు ఇదే సమయంలో గత రెండు సంవత్సరాల్లో నిర్వహించిన ఇంటి పన్నుకు సంబంధించిన సర్వేల్లో 60 శాతం వరకు లోపాలు ఉన్నాయంటే అది అధికారుల వైఫల్యం కాదా అని నిలదీసి వెంటనే సర్వేలను సరిచేసి మున్సిపల్ ఆదాయాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా 19 నుంచి 24 వార్డుల్లో ఎండాకాలంలో తీవ్ర నీటి కొరత నెలకొన్నా పట్టించుకోవడంలేదని విమర్శిస్తూ ముఖ్యంగా 22వ వార్డులో ట్యాంక్ నిర్మించినప్పటికీ ప్రజలకు నీరు అందక మహిళలు ఇబ్బందులు పడుతున్నారని దానిపై తక్షణ చర్యలు తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, మేనేజర్ అంకుష్ షావలి, మున్సిపల్ కౌన్సిలర్ అధికారులు పాల్గొన్నారు.



# కేంద్రం దొంగచాటుగా ధరలు పెంచుతోంది

**-మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ గౌడ్**



నరసింహుల పేట ఏప్రిల్ 28 జిల్లా మహబూబాబాద్

కేంద్ర ప్రభుత్వం దొంగచాటుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతోందని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ గౌడ్ అన్నారు. మంగళ వారం జాతీయ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న గోల్ బొడ్డా తండా గ్రామ పంచాయతీ కూలీలను కలసి ఉపాధి హామీ పథకాన్ని రక్షించాలని పాత విధానాన్ని కొనసాగించాలని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ

కేంద్రం పెట్రో ధరలు పెంచడం వల్ల కంపెనీలకు నష్టం వస్తోందని, అందుకే అవి సప్లై చేయలేకపోతున్నాయన్నారు. పెట్రో ఉత్పత్తుల కొరత కారణంగా హార్వెస్టర్లు, ట్రాక్టర్లు నడవడం లేదని, దీంతో వ్యవసాయ రంగంపై ప్రభావం పడుతోందన్నారు. స్థానిక రైతులను కాదను ఇతర దేశాల నుంచి మక్కలు కొనేందుకు కేంద్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని విమర్శించారు. స్థానిక రైతులు పండించే పంటలను ఇక్కడే కొనాలని, ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవడాన్ని ఆపేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తుందే తప్ప ఒక్క గింజను కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. యుద్ధం కారణంగా ఎగుమతులు నిలిచిపోవడంతో ధరలు తగ్గిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. ఈ విధానాల కారణంగా బీజేపీ పాలనలో లక్షలాది మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, మోడీ పాలనలో ఆదివాసీలు, దళితులపై దాడులు పెరిగాయని చెప్పారు. ఢిల్లీ రైతు పోరాటం సమయంలో వందలాది మంది రైతులు ప్రాణాన్ని పణంగా పెట్టి పోరాడారని గుర్తు చేస్తూ, వారి ఐక్య పోరాటం కారణంగా కేంద్రం మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చిందని వివరించారు. నేడు ఉపాధి హామీ పథకాన్ని రక్షించాలని అంటే పోరాటమే మార్గమని పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతుందని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ గ్రామ సర్పంచ్ వీరన్న నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేష్ హరిలాల్ వీరన్న ఉపేందర్ ప్రవీణ్ సురేష్ రమేష్ కెకెసి బృందం సభ్యులు పాల్గొన్నారు..కేంద్రం దొంగచాటుగా ధరలు పెంచుతోంది : మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్ కేంద్ర ప్రభుత్వం దొంగచాటుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతోందని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ గౌడ్ అన్నారు. మంగళ వారం జాతీయ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న గోల్ బొడ్ఖా తండా గ్రామ పంచాయతీ కూలీలను కలసి ఉపాధి హామీ పథకాన్ని రక్షించాలని పాత విధానాన్ని కొనసాగించాలని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రం పెట్రో ధరలు పెంచడం వల్ల కంపెనీలకు నష్టం వస్తోందని, అందుకే అవి సప్లై చేయలేకపోతున్నాయన్నారు. పెట్రో ఉత్పత్తుల కొరత కారణంగా హార్వెస్టర్లు, ట్రాక్టర్లు నడవడం లేదని, దీంతో వ్యవసాయ రంగంపై ప్రభావం పడుతోందన్నారు. స్థానిక రైతులను కాదను ఇతర దేశాల నుంచి మక్కలు కొనేందుకు కేంద్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని విమర్శించారు. స్థానిక రైతులు పండించే పంటలను ఇక్కడే కొనాలని, ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవడాన్ని ఆపేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తుందే తప్ప ఒక్క గింజను కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. యుద్ధం కారణంగా ఎగుమతులు నిలిచిపోవడంతో ధరలు తగ్గిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. ఈ విధానాల కారణంగా బీజేపీ పాలనలో లక్షలాది మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, మోడీ పాలనలో ఆదివాసీలు, దళితులపై దాడులు పెరిగాయని చెప్పారు. ఢిల్లీ రైతు పోరాటం సమయంలో వందలాది మంది రైతులు ప్రాణాన్ని పణంగా పెట్టి పోరాడారని గుర్తు చేస్తూ, వారి ఐక్య పోరాటం కారణంగా కేంద్రం మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చిందని వివరించారు. నేడు ఉపాధి హామీ పథకాన్ని రక్షించాలని అంటే పోరాటమే మార్గమని పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతుందని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ గ్రామ సర్పంచ్ వీరన్న నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేష్ హరిలాల్ వీరన్న ఉపేందర్ ప్రవీణ్ సురేష్ రమేష్ కెకెసి బృందం సభ్యులు పాల్గొన్నారు..

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం




(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రవీణ్)

కరీంనగర్ జిల్లా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలు, వృద్ధులకు మరియు ఆకలితో ఉన్న వారికి అన్నదాన కార్యక్రమాలు క్రమంతప్పకుండా ప్రతిరోజు నిర్వహించబడుతున్నాయి.నిరంతర సేవా కార్యక్రమాలు లయన్స్ క్లబ్ సభ్యులు తమ సేవా నిరతిలో భాగంగా,దాతల సహకారంతో పలు ప్రాంతాల్లో నిత్యం పేదలకు ఆహారాన్ని అందిస్తున్నారు.ప్రతి రోజు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మార్కెట్ సమీపంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.లయన్స్ క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ సేవ చేయుట అంటే మాకు ఇష్టం సేవ చేయడం అంటే మాకు చాలా ఇష్టం.అనే నినాదం తో ముందుకు సాగుతున్నాం."అన్నం పరబ్రహ్మ స్వరూపం" ప్రతి పేద వాడి ఆకలి తీర్చడమే లయన్స్ క్లబ్ ఉదేశ్యం అని అన్నారు.లయన్స్ క్లబ్ మొదలు పెట్టి ఒక సంవత్సర నర కాలం పూర్తి అయింది. దాతల సహాయంతో ప్రతి రోజు 200 మందికి ఆహారాన్ని అందిస్తున్నాము.సోమవారం అన్నదాన వితరణ చేసిన ధాత నడిమెట్ల అనురాధ ధర్మేందేర్ పేదలకు అన్నధానం చేశారు.అనంతరం వారికి శాలువాతో సన్మానం చేశారు.అన్న ధానం చేయటం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి.అన్నదానం చేయడం హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మరియు గొప్ప దానంగా పరిగణించబడుతుంది. "అన్నదానం పరమ దానం" అని శాస్త్రాలు చెబుతున్నాయి.పేదల ఆకలి తీర్చడం మానసిక సంతృప్తిని ఇస్తుంది.అన్నదానం చేయడం వల్ల ఆకలితో ఉన్నవారి కడుపు నిండుతుంది.ఇది వారికి శారీరక శక్తిని,మనశ్శాంతిని ఇస్తుంది.దానం చేసిన వారికి అపరిమితమైన మానసిక సంతృప్తి కలుగుతుంది.అన్నదానం చేయడం వల్ల గత కర్మలు తొలగిపోయి,పాపాలు నశిస్తాయని నమ్ముతారు. పుణ్యఫలం,పాప విముక్తి కలుగుతుంది.ఇది జీవితంలో సానుకూల శక్తిని పెంచుతుంది."అన్నదాత సుఖీభవ" ఆశీర్వాదం :ఆకలితో ఉన్నవారు భోజనం చేసిన తర్వాత దీవించే "అన్నదాత సుఖీభవ" ఆశీర్వాదం అనే మాటలకు చాలా శక్తి ఉంటుంది.ఇది దాత జీవితంలో సుఖసంతోషాలను నింపుతుంది .అన్నదానాన్ని ఒక యజ్ఞంలా భావిస్తారు.ఇది దాతపై భగవంతుని అనుగ్రహాన్ని కలిగిస్తుందని ,జన్మజన్మల పాపాలను తొలగిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. సామాజిక బాధ్యత సేవ చేయటం వలన ఇది పేదలకు, సాధువులకు ,ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం ద్వారా మానవతా దృక్పథాన్ని,సేవా భావాన్ని పెంచుతుంది అన్నదానం చేయడం వల్ల ఒకరి ఆకలిని తీర్చడమే కాకుండా,దాతకు పుణ్యం, మనశ్శాంతి మరియు ఇతరుల ఆశీస్సులు లభిస్తాయి.ప్రతి ఒక్కరూ మన జీవితంలో ఏదో ఒక మంచి పని చేయాలి.పేదల ఆకలి తీర్చండి.పేదలకు చేర దీయండి, వారికి మీకు తోచిన సహాయాన్ని అధించండి అని లయన్స్ క్లబ్ నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు చీఫ్ అడ్వైసర్ చిదుర సురేష్, చైర్మన్ పెద్ది విద్యాసాగర్,కో చైర్మన్ బొడ్ల రవీందర్, ప్రసిడెంట్ శరత్ కృష్ణ,కో ఆర్డినేటర్ మ్యాడం శివకాంత్,ఫైనాన్స్ కో ఆర్డినేటర్ బట్టు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి కబ్జాకై తప్పుడు పత్రాలు సృష్టి

**-విలేకరి పై దాడి**



సామజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 28(ప్రతి నిధి)ఆర్కే నాయక్

మోతె మంగళవారం కౌలు కు భూమి ఇస్తే కబ్జా కు తప్పుడు పత్రాలు సృష్టించి భూమి యజమాని విలేకరి పై దాడికి దిగిన ఘటన మండల పరిధిలో భిక్య తండ గ్రామం లొ చోటు చేసుకుంది బాధితులు ధరవత్ రామకృష్ణ అనిత లు విలేకరుల సమావేశం లొ తెలిపిన వివరాల ప్రకారం భిక్య తండ గ్రామంలో సర్వే నుంబర్ 647/ఆ 1 గల భూమిని గ్రామంలొ ని పెద్దల సమక్షంలో సుమారు ఒక ఎకరం భూమిని 75 వేల రూపాయలకు కొనుగోలు చేయగా ఆనాటి నుంచి నేటి వరకు భూమి కబ్జా లొ ఉండి వ్యవసాయం చేస్తున్నామని కొంత కాలం వరకు భూమిని కౌలు కు ధరావతు అనిత బాబాయి అయిన బానోతు లింబా కు ఇవ్వగ అదును చూసి తప్పుడు పత్రాలు సృష్టించి పట్టాను చేయించుకోవాలని ప్రయత్నం చేయగా అప్పటి తహసీల్దార్ సమాచారం మేరకు తిరిగి మాకు పట్టా చేయడం జరిగిందని ఆర్కే అనిత చెప్పారు సోమవారం రాత్రి పొలం కోయించడానికి వెళ్లగా బానోతు లింబా కుటుంబ సభ్యులు బానోతు శ్రీను సక్కు జ్యోతి మరియు కళమ్మ లు మరో పది మంది కిరాయి మనుషుల తొ మా పై కర్రల తొ దాడి చేయగా తృటిలో ప్రాణాలు ప్రాణాపాయం నుంచి బయట పడి 100 కు ఫోన్ చేసి పోలీస్ ల సహకారం తొ బతికి బయట పడ్డామని బోరుమంటు తెలిపారు తప్పుడు పత్రాలతో మా పై దాడి కి వచ్చే వారితో ప్రాణ భయం ఉన్నదని తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు

## నీటి సరఫరాకు అంతరాయం కలగనివ్వం సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్





వెల్దండ, ఏప్రిల్ 29 సామాజిక తెలంగాణ :

వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామంలో వాటర్ ట్యాంక్ వద్ద మెయిన్ గేటు వాల్ మంగళవారం ఉదయం పాడై నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది.ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్ వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. నూతన గేటు వాల్వ్ తెప్పించి సాయంత్రం లోపే బిగించి గ్రామ ప్రజలకు నీటి సరఫరా పునరుద్ధరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఎండాకాలంలో గ్రామ ప్రజలకు నీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండలు, వార్డు సభ్యుడు పురుగుల లాలయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు గౌరీశంకర్, శశిధర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్-డీజిల్ కొరతపై సిపిఐ నిరసన



మహబూబాబాద్, ఏప్రిల్ 28 సామాజిక తెలంగాణ:

జిల్లా కేంద్రంలోని పెట్రోల్ బంకుల వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన జరిగింది. పెట్రోల్--డీజిల్‌ను కొరత లేకుండా సరఫరా చేయాలని, కృత్రిమ కొరత సృష్టిస్తున్న కార్పొరేట్ ఆయిల్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారథి రెడ్డి డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ, "పెట్రోల్--డీజిల్ కొరత వలన రైతులు, 108 అంబులెన్స్ సేవలు, పారిశుద్ధ్య పనులు అన్నీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. బ్లాక్ మార్కెట్ దందాను అరికట్టాలి. అత్యవసర సేవలు నిలిచిపోతే ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడతాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సంక్షోభంపై స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. "ప్రకటనలు మాత్రమే చేసి చేతులు దులుపుకోవడం సరైంది కాదు. వాహనదారులకు వెంటనే పెట్రోల్--డీజిల్ అందుబాటులోకి తేవాలి" అని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, మంద శంకర్, తండా శ్రీనాథ్, రాగం మల్లయ్య, మంద శీను, రవి, యాకయ్య, వేణు, తోట రమేష్, నునావత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన కొరత లేకుండా సరఫరా చేయాలి : కలెక్టర్ స్నేహ శబరీష్



మహబూబాబాద్, ఏప్రిల్ 28 సామజిక తెలంగాణ

జిల్లాలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరా సమస్యలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో హెచ్పిసిఎల్, బిపిసిఎల్, ఐఓసిఎల్ కంపెనీ ప్రతినిధులు, పెట్రోల్--డీజిల్ డీలర్లు, అదనపు కలెక్టర్ అనిల్ కుమార్, పౌరసరఫరా శాఖ అధికారులు పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ, "జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంధనాలను అందించాలి. ప్రస్తుత డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వేగం పెంచాలి. కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు. వ్యవసాయ ఆధారిత వాహనాలు, హార్వెస్టింగ్ యంత్రాలు, ట్రాక్టర్లకు ప్రాధాన్యత ఇవ్వాలి" అని సూచించారు.అలాగే, "పౌరసరఫరా శాఖ అధికారులు, ఆయిల్ కంపెనీ ప్రతినిధులు, డీలర్లు నిత్యం సమన్వయం చేసుకోవాలి. పెట్రోల్ బంకుల వద్ద డబ్బాలలో ఇంధనం తీసుకెళ్లరాదు. అవసరం లేకుండా అధిక వినియోగం చేయరాదు. ప్రభుత్వం వేగంగా సరఫరా చర్యలు తీసుకుంటోంది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని కలెక్టర్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో పౌరసరఫరా శాఖ అధికారి రమేష్, ఆయిల్ కంపెనీ ప్రతినిధులు ప్రణీత్, సౌమ్యదీప్, హరీష్ రాజ్, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.






# దర్శకురాలిగా మారతానంటున్న ఫరియా అబ్దుల్లా ..

## 'గాయపడ్డ సింహం' ప్రమోషన్స్‌లో ఆసక్తికర వ్యాఖ్యలు

జాతిరత్నాలు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఫరియా అబ్దుల్లా , చిట్టి పాత్రతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. తన సహజ నటన, భావ వ్యక్తీకరణతో యువతలో ప్రత్యేక స్థానం సంపాదించిన ఆమె, ఇప్పుడు 'గాయపడ్డ సింహం' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా విడుదలకు ముందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫరియా పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఈ చిత్రంలో తరుణ్ భాస్కర్ హీరోగా నటించగా, ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి కథానాయికలుగా కనిపించనున్నారు. తాను ఇందులో శాలిని అనే వ్లాగర్ పాత్రలో కనిపిస్తానని, చిన్న పాత్ర అయినప్పటికీ కథలో ప్రాధాన్యం ఉంటుందని ఫరియా తెలిపింది. తరుణ్ భాస్కర్‌తో ఒక ప్రేమ కథాంశం కూడా ఉంటుందని, దర్శకుడు కశ్యప్ కథను చాలా భిన్నంగా రూపొందించారని చెప్పింది. ఆయన సృష్టించిన పాత్రలు, కథా ప్రపంచం చాలా వినోదాత్మకంగా ఉంటాయని వెల్లడించింది.ఈ సినిమా పలు స్థాయిల్లో సాగే కథగా ఉంటుందని, ప్రతి పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని ఫరియా వివరించింది. తన పాత్రలో హాస్య అంశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రేక్షకులు సినిమా చూసిన తర్వాత మళ్లీ చూడాలనిపించేలా ఉంటుందని ఆమె ధీమా వ్యక్తం చేసింది. కథ నచ్చితే పాత్ర నిడివి గురించి పట్టించుకోకుండా నటిస్తానని ఫరియా పేర్కొంది. ఈ కథ వినగానే కొత్తగా అనిపించిందని, ప్రేక్షకులు ఖచ్చితంగా ఆనందిస్తారని ఆమె నమ్మకం వ్యక్తం చేసింది. తరుణ్ భాస్కర్‌తో పనిచేసిన అనుభవాన్ని గురించి మాట్లాడుతూ, ఆయన చాలా సరదాగా ఉంటారని, ఆయన హాస్య టైమింగ్ ప్రత్యేకమని చెప్పింది. చిన్న అభినయంతోనే నవ్వు తెప్పించగల సామర్థ్యం ఉందని పేర్కొంది. సినిమా తుది రూపం చాలా బాగా వచ్చిందని, ఇది విజయవంతమవుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ చిత్రంలో శ్రీ విష్ణు పాత్ర కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుందని, దానిని ఎంతో చక్కగా రూపొందించారని తెలిపింది. మానస చౌదరి హీరోను వదిలే పాత్రలో కనిపిస్తే, తాను అతనికి అండగా నిలిచే పాత్రలో నటించానని సరదాగా చెప్పింది. ఇక తన భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, ప్రస్తుతం కొన్ని కథలు రాస్తున్నానని, వచ్చే ఏడాది తన దర్శకత్వంలో సినిమా చేయాలని భావిస్తున్నానని ఫరియా వెల్లడించింది. ప్రస్తుతం 'భగవంతుడు', 'సిగ్మా' వంటి చిత్రాలతో పాటు సత్యదేవ్ కంచరణతో ఒక సినిమా కూడా చేస్తున్నానని తెలిపింది. 'గాయపడ్డ సింహం'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైన ఫరియా అబ్దుల్లా, భవిష్యత్తులో దర్శకురాలిగా మారాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.


# బాహుబలి 2' కి 9 ఏళ్లు..

## ఇండియన్ సినిమా రూపురేఖలు మార్చిన రాజమౌళి విజువల్ వండర్!


భారతీయ సినిమా చరిత్రను సమూలంగా మార్చేసి, తెలుగు సినిమా సత్తాను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఐకానిక్ మూవీ 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' నేటితో 9 ఏళ్లు పూర్తి చేసుకుంది. సరిగ్గా తొమ్మిదేళ్ల క్రితం 2017 ఏప్రిల్ 28న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించడమే కాకుండా సరికొత్త రికార్డులను లిఖించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా చిత్రబృందం 9 ఏండ్లు పూర్తిచేసుకున్నట్లు పోస్టర్‌ను వదిలింది.ప్రభాస్ కథానాయకుడిగా వచ్చిన ఈ చిత్రంలో రానా ప్రతినాయకుడిగా నటించాడు. తమన్నా, అనుష్క హీరోయిన్లుగా నటించగా.. రాజమౌళి దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం అప్పట్లోనే దాదాపు రూ.1,800 కోట్లకు పైగా ప్రపంచవ్యాప్త వసూళ్లు సాధించి రూ.1,000 కోట్ల మార్కును అందుకున్న తొలి భారతీయ సినిమాగా చరిత్ర సృష్టించింది. ముఖ్యంగా హిందీ చిత్రసీమలో సైతం అగ్ర హీరోల రికార్డులను తుడిచిపెట్టేసి, కేవలం హిందీ వెర్షన్‌లోనే రూ.500 కోట్లకు పైగా నెట్ వసూళ్లు సాధించి అందరినీ విస్మయానికి గురిచేసింది. నేడు భారతీయ సినిమాలో మనం చూస్తున్న 'పాన్-ఇండియా' ట్రెండ్‌కు బీజం వేసిన ఘనత నిస్సందేహంగా ఈ చిత్రానికే దక్కుతుంది.

# మళ్లీ రాబోతున్న '3 ఇడియట్స్'..

## ఆమీర్ ఖాన్ క్రేజీ అప్‌డేట్!




ఇండియన్ సినిమాను ఒక ఊపు ఊపేసిన '3 ఇడియట్స్' చిత్రానికి సీక్వెల్ రాబోతుందని తెలిపాడు మిస్టర్ పర్ఫెక్ట్ ఆమీర్ ఖాన్. ప్రముఖ దర్శకుడు రాజ్‌కుమార్ హిరానీ ప్రస్తుతం '3 ఇడియట్స్ 2' స్క్రిప్ట్‌పై కసరత్తు చేస్తున్నారని, ఈ కథ మొదటి భాగం ముగిసిన పదేళ్ల తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో ఉండబోతోందని ఆయన వెల్లడించారు. ఇటీవల బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమీర్ మాట్లాడుతూ.. హిరానీ వినిపించిన ఈ కథ అద్భుతంగా ఉందని, మొదటి భాగంలో ఉన్న హాస్యం మరియు భావోద్వేగాలు ఇందులోనూ పుష్కలంగా ఉన్నాయని పేర్కొన్నారు. అభిజిత్ జోషి, రాజ్‌కుమార్ హిరానీ కలిసి ఒక అసాధారణమైన కథను సిద్ధం చేశారని, ఈ ప్రాజెక్ట్ కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని ఆమీర్ తెలిపారు. మరోసారి ఫున్షుక్ వాంగ్డు (రంచో) పాత్రలో కనిపించే అవకాశం రాబోతుండటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఇక '3 ఇడియట్స్' చిత్రం విషయానికి వస్తే.. 2009లో విడుదలైన ఈచిత్రం భారతీయ విద్యా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ, స్నేహం, ఇష్టమైన రంగంలో రాణించాలనే సందేశాన్ని ఇస్తూ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆమీర్ ఖాన్‌తో పాటు ఆర్. మాధవన్, శర్మన్ జోషి, కరీనా కపూర్ నటించిన ఈ చిత్రం అప్పట్లో రూ.200 కోట్ల మార్కును దాటిన తొలి ఇండియన్ మూవీగా రికార్డు సృష్టించింది. చాలా కాలంగా ఈ సినిమా సీక్వెల్ గురించి చర్చలు జరుగుతున్నప్పటికీ, ఆమీర్ స్వయంగా క్లారిటీ ఇవ్వడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేవు. అయితే రాజ్‌కుమార్ హిరానీతో ఆమీర్ చేయాలనుకున్న 'దాదాసాహెబ్ ఫాల్కే' బయోపిక్ మాత్రం స్క్రిప్ట్ పరమైన కారణాల వల్ల ప్రస్తుతానికి నిలిచిపోయినట్లు సమాచారం. మరోవైపు ఆమీర్ ఖాన్ కెరీర్ విషయానికి వస్తే, ఆయన భారత్‌పే కో-ఫౌండర్ అశ్నీర్ గ్రోవర్ బయోపిక్‌లో నటించే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. రాహుల్ మోడీ దర్శకత్వం వహించనున్న ఈ చిత్రంలో శ్రద్ధా కపూర్ హీరోయిన్‌గా నటించే ఛాన్స్ ఉంది, దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ప్రస్తుతం ఆమీర్ ఖాన్ తన కుమారుడు జునైద్ ఖాన్ నటించిన 'ఏక్ దిన్' సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉన్నారు. సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం మే 1న విడుదల కానుంది. ఈ ప్రమోషన్ల వేదికగానే ఆమీర్ '3 ఇడియట్స్ 2' గురించి అప్‌డేట్ ఇచ్చి నెట్టింట భారీ హైప్‌ను క్రియేట్ చేశారు.



# లాయర్ పాత్రలో కాజల్

కాజల్ అగర్వాల్ లాయర్ పాత్రలో నటిస్తున్న చిత్రం 'ది ఇండియా స్టోరీ'. చేతన్ డీకే దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సాగర్ బి షిండే నిర్మిస్తున్నారు. జూలై 24న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకురానుంది. పంటసాగులో పురుగు మందుల వినియోగం, పెస్టిసైడ్స్ కంపెనీల కుంభకోణాల నేపథ్యంలో రైతు సమస్యల్ని, సమకాలీన అంశాల్ని చర్చిస్తూ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వ్యవస్థలోని అవినీతిపై పోరాడే న్యాయవాదిగా కాజల్ అగర్వాల్ కనిపించనుంది.రసాయనాల దుర్వినియోగం కేవలం పర్యావరణ సమస్య కాదని, అది మానవ సంక్షోభానికి దారితీస్తుందని, ఈ సినిమా ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించబోతున్నామని నిర్మాత సాగర్ బి షిండే తెలిపారు. నిజాయితీగా చేసిన ప్రయత్నమిదని, సందేశంతో పాటు వినోదాత్మక అంశాలుంటాయని దర్శకుడు చేతన్ డీకే చెప్పారు. ఈ చిత్రంలో కథానాయకుడిగా శ్రేయస్ తల్పడే నటిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నది.

# కన్నీళ్లను ఆపుకోలేకపోయా!

దక్షిణాదిలో తిరుగులేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్న సాయిపల్లవి 'ఏక్ దిన్' చిత్రంతో హిందీ చిత్రసీమలోకి అరంగేట్రం చేస్తున్నది. అమీర్‌ఖాన్ కుమారుడు జునైద్‌ఖాన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి సునీల్ పాండే దర్శకుడు. అమీర్‌ఖాన్ నిర్మాణ భాగస్వామి. మే 1న సినిమా విడుదల కానున్నది. ఈ సినిమా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సాయిపల్లవి భావోద్వేగభరితంగా మాట్లాడింది. తాను ఇప్పటివరకు ఏం సాధించానో తెలియదని, అయితే వివిధ భాషల్లో గొప్ప ప్రతిభావంతులతో కలిసి పనిచేశాననే సంతృప్తి మాత్రం మిగిలిందని చెప్పింది.హిందీ ప్రేక్షకులు తనను ఎలా స్వీకరిస్తారోనని కాస్త ఆందోళనగా ఉందని సాయిపల్లవి తెలిపింది. 'ఈ సినిమా చూసి కన్నీళ్లను ఆపుకోలేకపోయా. చుట్టూ లైట్స్ లేకుండా ఉంటే ఏడుపు ఆగేది కాదు. అమీర్‌ఖాన్‌లా అందరి ముందు ఎమోషనల్ అవ్వాలంటే చాలా ధైర్యం కావాలి. నేను మాత్రం భావోద్వేగాలను చాలా వరకు కంట్రోల్ చేసుకున్నా. 'ఏక్ దిన్' హృద్యమైన ప్రేమకథ. బాలీవుడ్‌లో నాకు శుభారంభాన్నిస్తుందనే నమ్మకం ఉంది' అని చెప్పింది. ఈ సినిమా 'ఒక రోజు' టైటిల్‌తో తెలుగులో విడుదలకానుంది.



Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com